సింహ వాహనంపై శ్రీసౌమ్యనాథుడు

నందలూరు : శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం సింహవాహనంపై శ్రీ సౌమ్యనాథ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఉత్సవమూర్తులకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిలో శ్రీ సౌమ్యనాథ స్వామి మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం ఐదు గంటలకు పల్లకి సేవ (డోలోత్సవం) కార్యక్రమం నిర్వహించారు. రాత్రి శ్రీ సౌమ్యనాథ స్వామి మృగరాజు అయిన సింహవాహనంపై మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లా నలుమూలలు నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని గోవింద నామ స్మరణలతో ఊరేగింపు వెంట కదిలి వచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఈవో నటేషన్ బాబు,ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్, ఎంపీపీ మేడ విజయ భాస్కర్ రెడ్డి, ఆలయ మాజీ అధ్యక్షులు అరిగెల సౌమిత్రి చంద్రనాథ్, సోమిశెట్టి ప్రభాకర్, గుణ యాదవ్, కాకిచంద్ర, అరిగే నాని, పెనుబాల నాగసుబ్బయ్య, ఆలయ అర్చకులు సునీల్ శర్మ, సాయి శర్మ, పాల్గొన్నారు.

నత్తనడకన వంద పడకల ఆస్పత్రి భవన నిర్మాణం

అరకొరగా వైద్య సేవలు
కొత్త భవనాలొస్తే రోగులకు మెరుగైన సేవలు
మౌలిక వసతులు అంతంత మాత్రమే
జిల్లా కేంద్రమైనా మారని వైద్య సేవలు

ప్రజాశక్తి - రాయచోటి

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భవన నిర్మాణ పనులను రూ.22 కోట్లతో మొదలుపెట్టింది. భవన నిర్మాణానికి బిల్లులు సకాలంలో అందకపోవడంతో నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. 2022 డిసెంబర్ చివరికల్లా పూర్తి కావాల్సిన ఈ భవనం సకాలంలో కాంట్రాక్టర్‌కు బిల్లులు అందకపోవడంతో భవన నిర్మాణ పనులు సాగుతున్నాయి. 2023 డిసెంబర్ నాటికన్నా భవనం పూర్త అయితే తప్ప రోగులకు మెరుగైన వైద్య సేవలు అందెటట్లు లేవు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడంతో నిర్మాణ పనులు నిదానంగా సాగుతున్నాయి. రాయచోటి జిల్లా కేంద్రమెనప్పటికీ ప్రధాన ఆసుపత్రి కేంద్రంలో చాలినన్ని బెడ్లు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఆసుపత్రికి రాయచోటి చుట్టుపక్కల ప్రాంతాలైన గాలివీడు, రామాపురం, చిన్నమండెం, సుండుపల్లి, లక్కిరెడ్డిపల్లి, తదితర ప్రాంతాల నుంచి రోజుకు 1200 నుండి 1500 వరకు సంఖ్యలో వైద్య సేవల కోసం వస్తున్నారు. గర్భిణులు కూడా ఆస్పత్రికి వైద్య సేవల కోసం వస్తూ ఉంటారు. కడప - చిత్తూరు, కడప-బెంగళూరు జాతీయ రహదారి కావడం గువ్వల చెరువు ఘాట్ దగ్గరగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. ప్రమాదంలో గాయపడిన వారిని రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తూ ఉంటారు. రోగులకు కావలసినవి సౌకర్యాలు, మౌలిక వసతులు అంతంత మాత్రమే ఉండడం గమనార్హం. కొత్త భవన నిర్మాణం పూర్తయితే వంద పడకల ఆసుపత్రి ద్వారా మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు వీలుంటుందని ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారు. ఆసుపత్రిలోని ఎక్స్‌రే కేంద్రంలో పాతకాలం నాటి మిషనర్ ఉంది. కొత్త భవనం వస్తే దాని స్థానంలో మరో కొత్త మిషనరీ మంజూరై మరింత వైద్య సేవలు అందే అవకాశముందని పలువురు చర్చించుకుంటున్నారు.రోగులకు మినరల్ వాటర్ అందుబాటులో తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆసుపత్రి పరిసరాల్లో ఎప్పటికప్పుడూ పారిశుధ్య పనులు చేపడితే తప్ప రోగాలు ప్రబలకుండా ఉంటాయని పలువురు వాపోతున్నారు. నిత్యం జనాలతో కిటకిటలాడే ప్రభుత్వాసుపత్రిలో మరిన్ని మెరుగు మెరుగైన వైద్య సేవలు భవన నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిన ఉంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఆసుపత్రి భవన నిర్మాణానికి సకాలంలో బిల్లులు చెల్లించి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వాస్పత్రిలో అసౌకర్యాల నడుమ రోగులు

నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

వంద పడుకల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి. అలాగే ఆస్పత్రి ఆవరణంలో తాగడానికి మంచినీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నాం .మంచినీటి సౌకర్యన్ని వేంటనే ఏర్పాటు చేయాలి.

-ఎం .నరసింహులు, వెలిగల్లు, గాలివీడు,మండలం.

మౌలిక సదుపాయాలు చాలా కీలకం

సాధారణంగా వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్న ప్రాంతం అభివృద్ధి అయ్యిందని అంటారు. జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో మెరుగైన వైద్యం లేక పోవడం బాధాకరం. అత్యవసర కేసులన్నింటినీ కడపరిమ్స్ ఆసుపత్రికి లేదా తిరుపతి రుయా ఆసుపత్రికి రెఫర్ చేయడం పరిపాటిగా మారింది. జిల్లా కేంద్రంలో వం ద పడకల ఆసుపత్రి నిర్మించాలని తలపెట్టినా పనులు నత్త నడకన సాగడం శోచనీయం. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిన పూర్తి కావడంతో పాటు ఐసియూ, వెంటిలేటర్, ట్రామా కేర్ సౌకర్యాలు కూడా కల్పించాలి. **-పి.శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కార్యదర్శి.**

మూడు నెలల్లో పూర్తి చేస్తాం

జిల్లా కేంద్రమైన రాయచోటి ప్రభుత్వ వంద పడగల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను మూడు నెలల్లో పూర్తి చేస్తాం. గతంలో బిల్లులు లేటు కావడం జరిగింది. ప్రస్తుతం బిల్లులు సకాలంలో వస్తున్నాయి. తను నూతనంగా బాధ్యతలు చేపట్టాను. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందజేస్తున్నాం.త్వరలో ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేస్తాం.

-డాక్టర్ డెవిడ్, ఆస్పత్రి సూపరింటెండెంట్

ఛార్జీలు తగ్గించకపోతే మరో విద్యుత్ ఉద్యమం తప్పదు

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి
వామపక్షాల ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ల వద్ద ధర్నా

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాయచోటి : ధర్నా చేస్తున్న వామపక్ష నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై పెనుభారం మోపుతోందని, వెంటనే ఛార్జీలు తగ్గించకపోతే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని వామపక్ష నాయకులు హెచ్చరించారు. వామపనక్ష పార్టీల పిలుపు మేరకు శుక్రవారం రాయచోటి-పీలేరు రోడ్డు వద్దనున్న సబ్‌స్టేషన్ వద్ద వామ పక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భగా సిపిఎం జిల్లా కమిటీ నాయకులు రామాంజులు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు, సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్‌ఛార్జీల భారం సామాన్యుడిపై మోపుతున్నాయని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వాడుకున్న విద్యుత్ కంటే అదనపు ఛార్జీలనే రాష్ట్రం ప్రభుత్వం అధికంగా వసూలు చేస్తోందని వాపోయారు. సామాన్యులు కరెంట్ బిల్లు చూస్తే షాక్ గుర్యేలా ఛార్జీలు పెంచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రూప్, సర్దుబాటు ,తదితర ఛార్జీలు, స్మార్ట్‌మీటర్ల పేరుతో వినియోగదారులను నిలువుదోపిడీ చేసున్నాయని చెప్పారు. వాడుకున్న విద్యుత్‌కు చెల్లించే బిల్లుగాక అదనంగా మరో ఆరు రకాల ఫిక్స్‌డ్, కస్టమర్, విద్యుత్ డ్యూటీ, ట్రూప్‌అప్, సర్దుబాటు, ఇందన, ఇందన సర్దుబాటు ఛార్జీల పేరుతో సామాన్యుడిని పీల్చి పిప్పి చేస్తోందని పేర్కొన్నారు. 2014 నుండి 2019, 2019 నుండి 2021, 2021-2022 ఆర్థిక సంవత్సరానికి వాడిన విద్యుత్‌ను ఇప్పుడు వసూలు చేస్తున్నారని చెప్పారు. గతంలో వాడిన విద్యుత్‌కు యూనిట్‌కు ఏప్రిల్ నుంచి జూన్ వరకు 0.20 పైసలు, జులై నుంచి సెప్టెంబరు వరకు యూ నిట్‌కు 0.63 పైసలు, అక్టోబర్ నుంచి డిశంబరు వరకు యూనిట్‌కు 0.57 పైసలు జనవరి నుండి మార్చివరకు యూ నిట్‌కు 0.66 పైసలు చొప్పున వసూలు చేస్తున్నారని పేర్కొ న్నారు. ఆత్మనిర్భత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతోనే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అనుమతించిందని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు వేగంగా అమలు చేస్తున్నారన్నారు. విద్యుత్ పంపిణీ వ్యవ స్థను కూడా ప్రయివేటీకరించాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోం దన్నారు. ఇలా విద్యుత్ ఛార్జీలు పెంచు కుంటూ పోతే గత టిడిపికి పట్టిన గతి ప్రస్తుత ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. వినాశకర విద్యుత్ విధా నాలను, దోపిడీకి వ్యతిరేకంగా ఐక్య ఉద్య మాలు చేపట్టి విద్యుత్ ఛార్జీలు తగ్గించే వరకు వామ పక్షాల ఆధ్వర్యంలో చేపట్ట బోయే ఉద్యమాల్లో వినియోగదారులు స్వ చ్ఛం దంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుమిత్రమ్మ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుదీర్ కుమార్, ఎఐటియుసి రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, ఎఐఎస్‌ఎఫ్ నాయ కులు లోకేష్, ప్రశాంత్, సునీత పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : ఏడి కార్యాలయం వద్ద నిరసన తెల్పుతున్ననాయకులు

రాజంపేట అర్బన్ : విద్యుత్ ఛార్జీల దోపిడీ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసం హరించుకోవాలని సిపిఎం, సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలపై పెనుభారం మోపుతున్న విద్యుత్‌ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీల ఉద్య మంలో భాగంగా రాజంపేట సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.రవి కుమార్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.శివరామకృష్ణదేవరా, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, ఎఐవైఎఫ్ నాయకులు శరత్, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు మహమ్మద్, నాయకులు పాల్గొన్నారు.

మదనపల్లె అర్బన్: రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపే విధానం రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కృష్ణప్ప డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల పిలుపు మేరకు శుక్రవారం మదనపల్లి తిరుపతి రోడ్డు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలభారం-స్మార్ట్ మీటర్లకు పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులను నిలువుదోపిడీ చేస్తు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి, హరినాథ్ శర్మ, వెంకటేష్, సిపిఐ నాయ కులు సురేష్ కుమార్, తిరుమల,దేవ, ఓబు లేసు, రఘునాథ్, రమణ సహదేవ పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా, రైల్వే కోడూరు సబ్ డివిజన్ ఏడి ఆఫీస్ వద్ద శుక్రవారం ఉదయం, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవ త్సరాలలో 25 వేల కోట్లు విద్యుత్ ఛార్జీలు ప్రజల పైన భారాల మోపారన్నారు. గత సంవత్సరం రూ. 1400కోట్లు, తిరిగి నేడు రూ 6000 కోట్లు వేశారన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు స్మార్ట్ మీటర్లు, ఉపసంహరించుకోకపోతే, గతంలో టిడిపి చంద్రబాబుకి పట్టిన గతే జగన్మోహన్ రెడ్డి పడుతుందని హెచ్చరించారు.కా ర్యక్రమంలో, సిపిఎం పార్టీ మండల నాయకులు బొజ్జ శివయ్య, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి జాన్ ప్రసాద్, మండల నాయకులు జగదీష్, లతీపు,సందీప్, చందు, కార్తీకు, రోహిత్ ,ఉదయ్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, మండల కార్యదర్శి, రాజశేఖర్, దార్ల నాగేశ్వరరావు, నాగమ్మ, కాంగ్రెస్ ఇంచార్జి గోసులాదేవి, జిల్లా కార్యదర్శి శాంతయ్య, రమేష్ పాల్గొన్నారు.

రాజంపేట : సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెల్పుతున్న వామపక్ష నాయకులు

మదనపల్లె : నిరసన తెల్పుతున్న వామపక్ష నాయకులు

బాల్య వివాహాల నియంత్రణకు చర్యలు

-రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

బాల్య వివాహలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి సూచించారు. శుక్రవారం వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుంచి కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపే పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు కూడా నేరస్థులు అవుతారని వివరించాలని చెప్పారు. జిల్లాల్లో బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా అమలు చేస్తున్న విద్య, వైద్యం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, జగనన్నకు చెబుదాం వంటి పథకాలను ప్రజలకు సంతృప్తి స్థాయిలో లక్ష్యసాధన అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో గర్భిణుల్లో రక్తహీనతను నివారించే విధంగా ఫ్యామిలీ కాన్సెప్ట్ డాక్టర్లు తమ సందర్శనలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మన బడి నాడు నేడు కింద పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాలలో సిగ్నల్ అందకపోవడంపై ఆ ఏరియాలలో ఫోర్ జి టవర్స్ ఏర్పాటుకు సంబంధించి వచ్చే శుక్రవారంలోగా స్థలం అప్పగించాలని సూచించారు. ఎన్‌సిడిసిడి సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ఆర్థికేతర వినతులు సంతృప్తి స్థాయి పెంచేలా నాణ్యతతో సత్వరం పరిష్కరించాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం పక్కాగా జిల్లాలో అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఒ కృష్ణ నాయక్, ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి, డిఎంహెచ్ ఓ డాక్టర్ కొండయ్య, డిఇఓ పురుషోత్తం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

వీడియోకాన్ఫరెన్సులో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీషా

ఫిర్యాదుకు స్పందన ఏదీ..? : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని రెండు వారాల కిందట ఆర్‌డిఒ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశామని ఇంతరకు అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ పేర్కొన్నారు. రాజంపేట పట్టణంలో బ్రాండ్స్ పేరుతో అధిక పీజులు వసూలు చేస్తున్న శ్రీ సాయి విద్యాలయ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం గాంధీ బొమ్మ దగ్గర ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న రవీంద్ర భారతి పాఠశాలను ఎటువంటి అనుమతులు లేకపోయినా శ్రీ సాయి విద్యాలయ స్కూల్ బోర్డు పెట్టి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా బ్రాండ్స్ పేరుతో విద్యను వ్యాపారంగా మార్చుకుని నడుపుతున్నారని చెప్పారు. సిబిఎస్ఇ సిలబస్ పేరుతో స్మార్ట్‌టెక్నో, ఒలంపియాడ్, ఐపిల్, సి. బ్యాచ్ అనే పేర్లతో విద్యార్థులను విడదీసి విద్యార్థుల తల్లి దండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూన్నారన్నారు. పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులు వంటివి పాఠశాలల్లోనే విక్రయిస్తూ మార్కెట్ ధరకంటే అధికంగా వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అటువంటి శ్రీ సాయి విద్యాలయ పాఠశాలతో పాటు కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల పై విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు కాసులకు కక్కుర్తి పడి 2023-24 విద్యాసంవత్సరంలో ఒక్క పాఠశాల కూడా తనిఖీలు చేయకుండా చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటవ తరగతి నుంచి దాదాపుగా రూ. 30 వేలు, 7 నుండి 10వరకు రూ.50 వేలు పైన తల్లితండ్రుల దగ్గర నుండి విచ్చలవిడిగా వసూలు చేస్తున్నారని వాపోయారు. శ్రీ సాయి విద్యాలయ, నారాయణతో పాటు మిగిలిన పాఠశాలల్లో కూడా విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లా పట్టి పీలుస్తున్నారని అన్నారు. వెంటనే అటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ, పట్టణ నాయకులు అఖిల్ , సుభాన్, గౌరీ శంకర్, హరి, మనోజ్, శ్రీనివాసులు, విజయ్ పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రైతు సమస్యల పరిష్కారానికి ఫిర్యాదుల పెట్టె

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

టమోటాల విక్రయాల నిమిత్తం మార్కెట్ యార్డుకు తీసుకొచ్చే రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి వీలుగా ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశామని టమోట మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ తట్టి శారదమ్మ పేర్కొన్నారు. శుక్రవారం టమోట మార్కెట్ కార్యాలయంలో డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ కార్యదర్శి సిబ్బందితో కలిసి ఫిర్యాదుల పెట్టెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు మార్కెట్ యార్డులో ఏదేని సమస్యలను ఎదుర్కొంటున్నాఆ సమస్యను పేపర్ పై రాసి ఫిర్యాదులు పెట్టిలో వేస్తే ఏరోజుకారోజు వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు శ్రేయస్సు కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. ఇటీవల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామన్నారు. ఇప్పరికే జాక్ పాట్ విధానాన్ని పూర్తిగా రద్దు చేశామన్నారు. మార్కెట్ యార్డులో మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషా సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులుకు త్వరలో నే శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ యార్డ్ కార్యదర్శి అబిలాష్ తోపాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఫిర్యాదు పెట్టెను ఏర్పాటు చేస్తున్న యార్డు చైర్‌పర్సన్ శారదమ్మ

భూ కబ్జాలు అరికట్టాలని ధర్నా

ప్రజాశక్తి- రాజంపేట అర్బన్

కొత్త బోయనపల్లెలో కొనసాగుతున్న భూకబ్జాలను అరికట్టాలని శుక్రవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద పద్మశాలియులు ధర్నా నిర్వహించారు. కొత్త బోయ నపల్లిలో కబ్జాలు నివారించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికేతరులు గ్రామంలో విచ్చలవిడిగా ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఆలయ మాన్యాలు, ఆస్థులను ఆక్ర మణకు గురవుతున్నాయని వాపోయారు. బస్టాండును భూ రాక్షసుల నుంచి కాపా డాలని కోరారు. గ్రామ కంఠ స్థలాలను కబ్జా దారుల కొరల నుంచి రక్షించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామస్తులు ఆర్‌డిఒ భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు.

ధర్నా చేస్తున్న బోయనపల్లె గ్రామస్తులు

విద్యా సామగ్రి పంపిణీ

మదనపల్లె అర్బన్ : తంబళ్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రిటైర్డ్ హెచ్ఎం జీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ఎంఇఒలు త్యాగరాజు, నాగ సుబ్బ రాయుడు హాజరై విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందని చెప్పారు. బాగా చదివి అనుకున్న లక్ష్యాలను అధిరోహించాలని ఆకా ంక్షించారు. విశ్రాంత హెచ్ఎం జీవి ప్రసాద్ విద్యార్థులకు ఉచితంగా విద్యాసామాగ్రి పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సాంబశివ, సిఆర్‌పి సుధాకర, దివ్యభారతి బుక్ సెంటర్ అధినేత ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

పసుపు కొనుగోళ్ల గడువు పొడిగింపు

రాయచోటి : జిల్లాలో జూలై 5 వరకు పసుపు కొనుగోళ్ల గడువును పొడిగించామని ఎపి మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ టి. త్యాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పసుపు కొనుగోళ్లను కింట్వాలుకు రూ.6850ల మద్దతు ధరను ప్రభుత్వం కేటాయించిందన్నారు. జిల్లాలో పసుపు కొనుగోళ్ల కార్యక్రమం ఈనెల 30తో ముగిసిందని పేర్కొన్నారు. పలువురు రైతుల నుంచి అందిన విజ్ఞప్తుల మేరకు జూలై 5 వరకు గడువును పొడిగించామన్నారు. ఇంకా ఎవరైనా పసుపును విక్రయించని రైతులుంటే 5వ తేదీ లోపు వ్యవసాయ మార్కెట్ కమిటీ రాజంపేట, బోయిన పల్లి కోనుగోలు కేంద్రం వద్ద విక్రయించుకోవాలని పేర్కొన్నారు.

పకడ్బందీగా 'జగనన్న సురక్ష' క్యాంపులు : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

జులై 1 నుంచి నిర్వహించబోయే జగనన్న సురక్ష క్యాంపులను పక్కాగా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ గిరిష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలతో జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జులై 1 నుంచి 24 వరకు జిల్లాలో జరిగే జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తారన్నారు. జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించే సచివాలయాలలో నెట్ కనెక్టివిటీతో పాటు కరెంటు, తాగునీరు, బెంచీలు తదితర అన్ని వసతులు ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో సర్వీస్ రిక్వెస్టులు సాధ్యమైనంత వరకు 100 శాతం పూర్తి అయ్యేటట్లు చూడాలని ఎంపిడిఒలకు సూచించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలని, జిలా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని చెప్పారు. వాలంటీర్లు తమ క్లస్టర్లలో ప్రతి ఒక్కరికీ శిబిరం జరిగే తేదీ, సమయం, ప్రదేశం ముందుగా తెలియజేయాలని కలెక్టర్ వివరించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్ టీం, ఎంపీడీవో టీం ప్రతి సచివాలయాన్ని సందర్శించాలని సూచించారు. క్యాంపు నిర్వహించే రోజు ఉదయం 9 గంటలకే చేరుకొని సంబంధిత పత్రాలు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగానే పక్కాగా ప్రణాళిక వేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. క్యాంపులు ఎప్పుడు, ఎక్కడ నిర్వహిస్తారో ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. ఇందులో ముఖ్యంగా జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, లావాదేవీ మ్యుటేషన్లు, ఫోన్ నంబర్‌కు ఆధార్ అనుసంధానం, పంట సాగు కార్డులు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు వంటి 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా జారీ చేస్తారని తెలిపారు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 'జగనన్న సురక్ష' పథకం క్యాంపులను పకడ్బందీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, మదనపల్లె, రాజంపేట, ఆర్డీవోలు మురళీ, భాస్కర్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కో-ఆర్డినేటర్ మనోహర్‌రాజు, జడ్పీ కోఆర్డినేటర్ రమణారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, మండల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

'జగనన్న సురక్ష'తో ఉచిత సేవలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం పై ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం నిమ్మనపల్లిలో స్థానిక నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, మల్లప్పలతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమం పై సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను గుర్తించి, ఉచితంగా అందించడానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 20వ వరకు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు అవసరమైన ధ్రువీకరణ పత్రాలలో ప్రజలకు ఉన్న ఆటంకాలను తొలగించడమే ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమం ద్వారా బియ్యం కార్డుల చేర్పులు, మార్పులు, బియ్యం కార్డుల విభజన, కుల, ఆదాయ, స్థిర నివాస పత్రాలు, రెవెన్యూ సమస్యలు, ఆధార్ లోని సమస్యలు పరిష్కరించి, 11 రకాల ఇతర సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ముందస్తుగా పర్యటిస్తూ ప్రజలకు అవసరమైన సేవలను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వాలంటీర్ వారికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, సొంపాపులమ్మ భర్త మల్లప్ప, వీఆర్‌ఓ రజనీకాంత్, సచివాలయ ఉద్యోగులు రాజేష్, ప్రమోద్, రెడ్డిశేఖర్, శ్రీకాంత్, కుమార్ నాయక్, పురుషోత్తం, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం 7,8,9 తరగతులలో ఖాళీ ఉన్న సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఎంఇఒ తిరుమలరావు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ప్రవేశ పరీక్షను ఎంఇఒ సందర్శించారు.అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులు యూనిఫాంలో పాఠశాలకు వెళుతున్నారా, జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులందరికీ అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు యూనిఫాం కుట్టించుకునేటప్పుడు ప్రభుత్వం వారు నిర్దేశించిన ప్రకారమే కుట్టించుకోవాలని విద్యార్థులకు సలహాలు, సూచనలు తెలిపారు. పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను కూడా పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయవలసిందిగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సుమతిని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లీలాశేఖర్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ శివప్రసాద్, సిఆర్‌పి లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందలూరు : మాట్లాడుతున్న అధ్యక్ష, కార్యదర్శులు

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-నందలూరు

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని క్లబ్ మాజీ ప్రెసిడెంట్ కుర్రామణి యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధుల సమ్మతితో నందలూరు లయన్స్ క్లబ్ నూతన ప్రెసిడెంట్‌గా శ్యామనబోయిన గురుప్రసాద్, సెక్రటరీగా దాసరి నరసింహులు, ట్రెజరర్‌గా కొత్తపల్లి రాజా చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ క్లబ్ ద్వారా మరిన్ని సేవలు విస్తృతంగా చేయ డానికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతి నిధులు గొబ్బిళ్ళ సుబ్బరామయ్య, గాడి సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

గాలివీడు మానవత అధ్యక్షులుగా రామ్మోహన్ నాయుడు

గాలివీడు : మండల మానవతా సంస్థ అధ్యక్షులుగా రామ్మోహన్‌నాయుడు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తొమ్మిది మంది సభ్యులను గాలి శ్రీనివాసులు , కార్యదర్శి ట్రెజరర్ చంగల్ రాజు, ఇసి సభ్యులుగా దామోదరయ్య, చందునాయక్, శంకరయ్య, పార్థసారథిరెడ్డి, రాజ బక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు సహదేవరెడ్డి, రామానుజరెడ్డి, జిల్లా మానవతా సంస్థ అధ్యక్షులు ప్రసాద్‌యాదవ్, రెడ్డన్న మండల చైర్మన్ సుబ్బారెడ్డి, కన్వీనర్ శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సుభాష్ సేవలు ఆదర్శనీయం

కలికిరి : ప్రొఫెసర్ సుభాష్ సేవలు తోటి అధ్యాపకులకు ఆదర్శనీయమని అనంతపురం జెఎన్‌టియు రిజిస్ట్రార్ డాక్టర్ శశిధర్, ప్రిన్సిపల్ ఎస్‌వి సత్య నారాయణలు కొనియాడారు. స్థానిక జఎన్‌టియు కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్.వి.సత్య నారాయణ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సుభాష్ పదవి విరమణ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శశిధర్ మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైందని, ఆ వృత్తిలో సుదీర్ఘంగా తోటి అధ్యాపకులతో విద్యార్థులతో విలువైన సమయం కేటాయించి వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడంలో ఎంతో కృషి చేశారని వారు కొనియాడారు. ప్రొఫెసర్ సుభాష్ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో సహజమేనని, వృత్తిపరంగా, తోటి అధ్యాపకులను వదిలి వెళ్ళడం బాధనిపించిన ఏదో ఒక సమయంలో అందరూ పదవి విరమణ చేయక తప్పదని అన్నారు. అనంతరం ప్రొపెసర్ ఆయన సతీమణి రాధికను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

'నేడు జగనన్న సురక్ష సభలు'

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని గువ్వలచెరువు, కుమ్మరపల్లి, గ్రామాలలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ హైదర్‌వలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జగనన్న సురక్ష కార్యక్రమానికి మండల అధికారులు రెండు టీములుగా ఏర్పాటు చేసుకుని మొదటి గువ్వల చెరువు గ్రామ సచివాలయంలో ఎంపిడిఒ హైదర్‌వలి, ఆర్‌ఐ రవికుమార్, కుమ్మరపల్లి గ్రామ సచివాలయంలో డిటి అరవింద్ కిషోర్, ఇఒపిఆర్‌డి ఉషా రాణిలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. 0 నుంచి 6 సంవత్స రాలోపు పిల్లలకు ఆధార్, మొబైల్ ఆధార్ లింకు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. **నిమ్మనపల్లి :** మండలంలో జగనన్న సురక్ష గ్రామ సభలను శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శేషగిరిరావు తెలిపారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. అగ్రహారం, బండ్లపై గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమ గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. **బి.కొత్తకోట :** నగర పంచాయతీ పరిధిలోని తాకటంవారిపల్లి ఒకటవ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ నరసింహ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం అయన మాట్లాడుతూ ఇదివరకే తమ సమస్యలు తెలియబరిచిన ప్రజల టోకెన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

జగనన్న కాలనీలో ఆక్రమణల జోరు

పట్టని సంబంధిత అధికారులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణం బద్దిపల్లిగుట్టలో జగనన్న కాలనీలో ఆక్రమణలు జోరుగా సాగుతున్నాయి. అర్హులైన లబ్ధిదారులకి 1022 సర్వే నెంబరులో జగనన్న గృహనిర్మాణ పథకంలో భాగంగా స్థలాన్ని కేటాయించారు. ఇందులో కొందరు తమకు కేటాయించిన స్థలంతోపాటు ఖాళీగా ఉన్న స్థలాన్ని కలుపు కొని కట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మరికొందరు ఎటు వంటి ఇంటి పట్టాలు మంజూరు చేయనప్పటికీ యధేచ్ఛగా ఇంటి నిర్మాణాలు చేపట్టారు. ఇంత జరుగుతున్నా నగర పంచాయతీ సచి వాలయ ఇంజినీర్ అసిస్టెంట్ రోజు వెళ్లి బిల్లు మంజూరు కోసం ఫోటో తీసేకి వెళ్తున్నారని, ఈ తతంగం వారికి కనిపించడం లేదా అని ప్రజలు చర్చించు కుంటున్నారు. ప్రభుత్వ స్థలాల్లో జోరుగా ఆక్రమణలు జరుగుతున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరించడం పట్ల మరికొందరు బహిరం గంగానే విమర్శలు చేస్తున్నారు. ఇందులో 275 ప్లాట్‌ను కేటాయించిన లబ్ధిదారుడు ఖాళీగా ఉన్న స్థలాన్ని కలుపుకునేందుకు ఇప్పటికే ఇటుకలను ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకుంటున్న వారిని గుర్తించి ఆక్రమాలను అరికట్టాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

ఇంటి పట్టా మంజూరు కాకున్నా ఏర్పాటైన బొంకు

మంజూరైన స్థలంతో పాటు ఆక్రమణ స్థలంలో చేపడుతున్న ఇంటి నిర్మాణం

ఆక్రమణలు తొలగిస్తాం

నేను బాధ్యతలు చేపట్టి నెలరోజులు మాత్రమే అవుతుంది. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఆక్రమణలు తొలగిస్తాం. గతంలోని సంగతులు నాకు దృష్టికి రాలేదు. జగనన్న కాలనీలో ఎవరైన ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం.

- రఫిక్ అహ్మద్, తహాశీల్దార్, బి.కొత్తకోట

గణాంకాలతో ఆర్థిక ప్రణాళికలపై నిర్ణయాలు

ప్రజాశక్తి-కురబలకోట

గణాంకాలతో ఆర్థిక ప్రణాళిక, బడ్జెటింగ్‌లో నిర్ణయాలు తీసుకోవచ్చని కళాశాల అసోసియేట్ డీన్ ఆర్‌డి డాక్టర్ తులసీరామ్‌నాయుడు అన్నారు. శుక్రవారం మిట్స్‌లో జాతీయ గణాంకాల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ గణాంక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 29న మనం జరుపు కుంటామని, 2007లో భారతదేశానికి చెందిన శాస్త్రవేత్త, గణాంక నిపుణుడు ప్రొఫెసర్ పిసి మహలనోబిస్ గౌరవార్థం ఈ దినోత్సవాన్ని జరుపు కుంటామని ఆయన అన్నారు. ప్రణాళికా బద్ధంగా సమాచారాన్ని బయటకు తీసుకురావడంలో గణాంకాలు అన్ని రంగాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు.గణిత విభాగాధిపతి డాక్టర్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ గణాంకాలలో డేటాను సేకరించడం, విశ్లేషించడం, నిర్వహించడం, ప్రాతినిధ్యం వహించడం వంటివి ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో కళాశాల సిఎస్‌ఇ (ఎఐ) విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణాంకాల దినోత్సవంలో మాట్లాడుతున్న తులసీరామ్‌నాయుడు

దళితులపై వివక్ష చూపితే కఠిన చర్యలు

కురబలకోట :అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న తహాశీల్దార్

ప్రజాశక్తి-కురబలకోట

దళితుల పట్ల కుల వివక్ష చూపకూడదని కురబలకోట తహశీల్దార్ భీమేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పిచ్చలవాండ్లపల్లె పంచాయతీ అంగడిల్లు దగ్గర హరిజనవాడలో పౌరహక్కుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దళితవాడల్లో సమస్యలు ఉంటే అధికారులు, ప్రజాప్రతినిధులు వివక్ష చూపకుండా సమస్యలు పరిష్కరించాలని కోరారు. దళితులు హోటల్లో, బార్బర్‌షాప్ వంటి వాటిలో కూడా అందరని సమానంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సుగుణ, సర్వేయర్ బువనేశ్వరి, అగ్రికల్చర్ అధికారి రాధ, మాజీ సర్పంచ్ అశోక్ కుమార్ రెడ్డి, హరిజనవాడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **కలికిరి :** ప్రాథమిక హక్కులపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ భాగ్యలత అన్నారు. పౌర హక్కుల దినం సందర్భంగా శుక్రవారం కలికిరి మండలం మహల్ పంచాయతీ కూరాకులవారిపల్లెలో తహశీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పౌర హక్కుల గురించి, వాటి ఉద్దేశం గురించి వివరించారు. ఎస్‌ఐ రహీముల్లా మాట్లాడుతూ మానిటరీ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలు, కార్లపై వేగంగా వెళ్ళవద్దని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్లు ఉపయోగించవద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రియాజ్, విఆర్‌ఒ, విఆర్‌ఎ, రెడ్డెప్ప, ఏసురాజు ఎస్‌సి, ఎస్‌టి నాయకులు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమ ఫలాలు :'చింతల'

ప్రజాశక్తి-వాల్మీకిపురం

సంక్షేమ ఫలాలు గడప గడపకూ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్త ఇందిరమ్మ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నాలుగేళ్లలో కుటుంబాలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులు విన్నవించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 99శాతం హామీలన్నింటినీ అమలు చేశారన్నారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా వారం రోజులుగా అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి అర్హులను గుర్తించి వారికి పథకాలు మంజూరు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్, ఇఒ ఉదయ్ కుమార్, సర్పంచ్ గంగులమ్మ, ఉపసర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌కలీమ్, నాయకులు నీళ్లభాస్కర్, రఘు, రాయుడు, నరసింహులు, షాహెద్, రాజేష్, ఆనంద్, విశ్వనాథ్, శివారెడ్డి, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



బుక్‌లెట్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

బాధితుడికి ఆర్థిక సహాయం అందిస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

నిరుపేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మూరే వాండ్లపల్లి పంచాయతీ టేకలకోనకు చెందిన అమరాల ఆనంద అనారోగ్యంతో బాధ పడు తుండడంతో రూ.25వేలు ఆర్థికసాయం అందించి, బెంగళూరుకు చెందిన వైదేహీ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందిం చేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరుపేదల ఆరోగ్యమే లక్ష్యంగా 108, 104, విలేజ్ క్లినిక్, ఆరోగ్యశ్రీ తదితర పథకాలను తీసుకొచ్చారన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదలకు డబ్బులు అందిస్తు న్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, నాయకులు నారదరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, కిషోర్, శీన, ద్వారకరెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఆర్‌బికె చైర్మెన్ నీళ్లభాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గండబోయనపల్లి సచివాలయంలో గృహసా రథులు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రధాన లక్ష్య మన్నారు. అర్హులందరికీ పథకాలు అందించే ఉద్దేశంలతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్షను అమలు చేస్తున్నారన్నారు. కార్య క్రమంలో సచివాలయాల కన్వీనర్ రాయుడు, సర్పంచ్ గుర్రప్ప, నాయకులు రాజన్న, శీన పాల్గొన్నారు.

తపాల అధికారి నిరంజన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కలికిరి

కలికిరి తపాలాశాఖ అధికారి నిరంజన్ సేవలు అభినందనీయమని తపాల ఇన్స్పెక్టర్ విజయభాస్కర్ కొనియాడారు. గత మూడు సంవత్సరాలుగా కలికిరి శాఖ తపాల కార్యాలయంలో మేనేజర్‌గా పనిచేస్తున్న నిరంజన్ బదిలీపై వాల్మీకిపురం తపాలశాఖకు వెళ్లారు. ఈ సందర్భంగా కలికిరి కార్యాలయంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఆయన కలికిరి మేనేజర్‌గా పని చేస్తూ ఎన్నో తపాల సేవా కార్యక్రమాలును ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి వద్దకు తీసుకెళ్లారని తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న తపాల సిబ్బంది కూడా ఆయనకు సహకరిస్తూ తపాల శాఖను అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని తెలిపారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఎన్నో తపాలా సేవా కార్యక్రమాలను మండలంలో అన్ని గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, కలికిరిశాఖను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి సహకరించిన సిబ్బందిని అభినందించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.

అజెండా లక్ష్యంగా మండల సమావేశం

గాలివీడు : స్థానిక ఎంపిడిఒ సభా భవనంలో శుక్రవారం ఎంపిపి జల్లా పద్మావతమ్మ, ఎంపిడిఒ ఆధ్వర్యంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గోపనపల్లి సర్పంచ్ కేశవరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కార్యాలయంలో గత రెండు సంవత్సరాల నుంచి కమిషన్ ఇవ్వనిదే హార్టికల్చర్ బిల్లులు రాలేదని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారి మురళీధర్ మాట్లాడుతూ చిరుధాన్యాలు ఎంతో ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని వీటిని సాగు చేసుకోవాలని అని పేర్కొన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమావతి మాట్లాడుతూ నాడు-నేడు కింద 15 అంగన్వాడీ కేంద్రాలు మంజూరయ్యాయని 12 వరకు పునాదుల వరకు వచ్చాయని తెలిపారు. గోరాన్‌చెరువు ఎంపిటిసి శ్రీనివాసులు మాట్లాడుతూ చుక్కల భూములు మండలంలో ఎంత వరకు జరిగాయని కోరడంతో డిటి తిమ్మారెడ్డి మాట్లాడుతూ మండలంలో 200 ఎకరాల దాకా చుక్కల భూములు ఉన్నాయని తెలిపారు. కార్య క్రమం లో ఎంపిటిసిలు సరస్వతి, అన్నపూర్ణాదేవి, సర్పంచులు కేశవరెడ్డి, నారా యణ, ఎంఇఒ శ్రీనివాసులు చెక్కిరేనాయక్ సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

గుండెపోటుతో సీనియర్ అసిస్టెంట్ మృతి

పుల్లంపేట : మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు బత్తిన విశ్వనాథరెడ్డి(49) శుక్ర వారం గుండెపోటుతో హఠాత్తుగా మృతి చెందారు. వివరాల్లోకి వెళితే విశ్వనాథరెడ్డికి భార్య, ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. ఇద్దరు పిల్లలు బి.టెక్‌పూర్తి చేశారు. విశ్వనాథరెడ్డి మృతి పట్ల తహశీల్దార్ నరసింహ కుమార్, రెవెన్యూ సిబ్బంది తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. విశ్వనాథరెడ్డి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.

భారతీయుడు-2 సినిమా షూటింగ్ సందడి

పీలేరు : కెవిపల్లి మండలం, జిల్లెళ్లమంద పంచాచతీ, దేవాండ్లపల్లి సమీపంలో భారతీయుడు-2 సినిమా షూటింగ్ సందడి నెలకొంది. శంకర్ దర్శకత్వంలో ప్రముఖ కథానాయకుడు కమలహాసన్, కాజల్ అగర్వాల్ జంటగా నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ శుక్రవా రం పింఛానదిలో జరిగింది. శంకర్ దర్శకత్వంలో చిత్ర నిర్మాణం జరగనుంది.కమలహాసన్, కాజల్ అగర్వాల్‌ను చూడటానికి జనం ఎగబడ్డారు.

పూర్తయిన రెండువరుసల తారురోడ్డు

మూడు దశాబ్దాలకు నెరవేరిన కల

పూర్తయిన బి.కొత్తకోట-శంకరాపురం రోడ్డు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని బి.కొత్తకోట-శంకరాపురం రోడ్డు మహర్దశ సంతరించుకుందని, మూడు దశాబ్దాల కల నెరవేరిందని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ అహ్మద్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.23 కోట్లతో రెండు వరుసల తారు రోడ్డు నిర్మాణం పూర్తయిందని అన్నారు. ఈ రోడ్డు మండల ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని అన్నారు. మండలంలో ఏ సమస్య వచ్చినా సత్వరమే స్పందించి దాని పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ చూపడం ప్రశంసనీయమన్నారు. శంకరాపురం రోడ్డు నిర్మాణానికి రూ.23 కోట్లు మం జూరు చేయడం ఎమ్మెల్యే పనితనానికి నిదర్శనమని కొనియడారు. త్వరలో రాజంపేట ఎంపీ వెంకట మిథున్ రెడ్డి చేతుల మీదుగా రోడ్డును ప్రారంభించి ప్రజలకు కానుకగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయుబ్ బాషా, కన్వీనర్లు సిఆర్.చిన్నికష్ణ, అంజమ్మ, చాంద్‌బాషా పాల్గొన్నారు.

వైసిపి జెసిఎస్ మండల ఇన్‌ఛార్జ్‌ల నియామకం

ప్రజాశక్తి-గాలివీడు

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని గోపనపల్లె గ్రామానికి చెందిన నల్లాబత్తుని వెంకటరెడ్డి, గాలివీడు కు చెందిన ఎస్‌కె ఖాద ర్‌మోద్దీన్‌లను వైసిపి జెసిఎస్ మం డల ఇన్‌ఛార్జిలుగా నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను వైసిపి జెసిఎస్ మండల ఇన్‌ఛార్జిలుగా నియమించిన సిఎంకు, ,పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న జర్నలిస్టుల ఐక్యవేదిక నాయకులు

మీడియా ప్రతినిధిపై దాడి అమానుషం

ప్రజాశక్తి-పీలేరు

జిల్లాలోని పీలేరులో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధిపై జరిగిన దాడిని జర్నలిస్టుల ఐక్యవేదిక నాయకులు తీవ్రంగా ఖండించారు. 29వ తేదీ సాయంత్రం స్థానిక తిరుపతి రోడ్డులో జరుగుతున్న గొడవను చిత్రీకరిస్తూ విధి నిర్వహణలో ఉన్న ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి విధులను అడ్డుకోవడమే కాకుండా విలేకరిపై దాడికి దిగిన సంఘటన చోటు చేసుకుంది. శుక్రవారం జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పీలేరు జర్నలిస్టుల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ రోజు రోజుకూ పాత్రికేయులపై దాడులు ఎక్కువ అవుతున్నాయని, భవిష్యత్తులో పాత్రికేయులపై దాడులు జరిగకుండా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టానికి సమానమైన చట్టం తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పాత్రికేయులు పఠాన్ జాకీర్ హుస్సేన్, ఖాదర్‌బాషాషేక్, రమణారెడ్డి, జలకనూరి చంద్రశేఖర్‌రాజు, రవి నాయక్, సురేంద్ర, సుఫీ, రవి, మస్తాన్, రవి కిషోర్, గండికోట వెంకటేష్, జానం గంగిరెడ్డి, జమీలా గౌస్, తులసి, భరత్, రాము, లోకనాథం, మీడియా సలహాదారు, న్యాయవాది హరీష్ పాల్గొన్నారు.

వైసిపి అరాచక పాలనతో భయానక పరిస్థితులు

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎస్.ఎం.పర్వీన్ తాజ్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

వైసిపి అరాచక పాలనతో రాష్ట్రంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్‌తాజ్ ఆరోపించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో టిడిపి ముస్లిం మైనార్టీనాయులు అన్వర్‌బాషాను ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఉద్దేశపూర్వకంగానే ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. బక్రీదు పండుగ రోజు అన్వర్‌బాషాను అరెస్టు చేసి వారి కుటుంబ సభ్యులను మనోవేదనకు గురి చేశారని అన్నారు. నాలుగేళ్ల వైసిపి పాలన ముస్లింల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కరువైందన్నారు. 2024 ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని కూలదోయడానికి ముస్లింలందరూ ఏకతాటిపై నడవాలన్నారు. టిడిపితోనే ముస్లిం మైనారిటీలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రవికుమార్, ప్రభాకర్, చంద్రశేఖర్ మదార్‌సాబ్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

యువకుడిపై దాడి ఘటనలో నలుగురిపై కేసు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

యువకుడిపై నలుగురు వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన గురువారం నిమ్మనపల్లి మండలంలో జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడికి సంబంధించిన నలుగురు వ్యక్తులపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు..నిమ్మనపల్లెకు చెందిన అఫ్రోజ్ అలీఖాన్ (35), ఇదే గ్రామానికి చెందిన సమీప బంధువైన ముఖాసిద్ అలీఖాన్(45)కు మధ్య గత కొంతకాలంగా కొన్ని వివాదాలు ఉన్నాయన్నారు. ఇరువురు వ్యక్తిగతంగా కక్షలు పెంచుకున్నట్లు తెలిపారు. గురువారం మధ్యాహ్నం ముఖాసిద్ అలీఖాన్, వసీం, అంజుం, ఇమాముద్దీన్ లతో కలిసి అఫ్రాజ్ అలీఖాన్ పై దాడికి పాల్పడ్డారన్నారు. ఈ దాడుల్లో అఫ్రోజ్ అలీఖాన్ తలకు తీవ్రగాయం అయినట్లు తెలిపారు. బాధితుడు అఫ్రోజ్‌అలీఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కలికిరి

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. శుక్రవారం ఉదయం మండలములోని పత్తేగడ పంచాయతీ ఎర్రబల్లి వద్ద రెండు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో వాహనంలో ప్రయాణించే నలుగురికి తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. పాలెం గ్రామానికి చెందిన ఎం.శివ, నవీన్‌లు తాపీ మేస్త్రీలు కలికిరి పట్టణంలో పనిచేయడానికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా, కలికిరి నుంచి ఇందిరమ్మ కాలనీకి చెందిన ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై పాలెంవైపు వెళుతూ ఎర్రపల్లి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయని తెలిపారు. ఈ ఘటనలో తాపి మేస్త్రిగా పనిచేసే శివకు తీవ్ర గాయాలు కావడంతో ఆటోలో కలికిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన చికిత్స కొరకు తిరుపతి రుయా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. గాయపడిన ముగ్గురు చికిత్స పొందుతున్నారని తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రహీం తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం-ప్రజలపక్షం
వైద్యరంగ
ప్రత్యేక సంచిక
ఎడిటివి ఫీచర్ -వైఎస్ఆర్/అన్నమయ్య
01.07.2023 శనివారం

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ...
నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుచున్న
డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మరియు పట్టణ ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Ph : 08564 - 250633
Cell : 92900 55674

శ్రీ కృష్ణ హాస్పిటల్
తల్లి పిల్లల మరియు మానసిక వైద్యశాల
శ్రీ కృష్ణ న్యూరోమైండ్ కేర్ సెంటర్

డా॥ పి.వి. చంద్రశేఖర్
M.B.B.S., D.C.H,
పుట్టిన మరియు చిన్న పిల్లల వైద్య నిపుణులు
Regd.No. 40732

డా॥ యస్. కవితా ప్రసన్న
M.B.B.S., MD. (Psy)
నరములు, మెదడు మరియు మానసిక వైద్య నిపుణులు
Regd.No. 42677
5/371, విజయనగరంవీధి, ప్రొద్దుటూరు - 516 360.

వైద్యులకు ఆదర్శం

బిసి రాయ్

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

సమాజంలో ఉన్న వృత్తులూ దేనికదే ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. వైద్య వృత్తి మాత్రం మిగతా వాటికి భిన్నంగా పవిత్రమైనదిగా చెప్పవచ్చు. ఎందుకంటే మరణపు చివరిటంచులదాకా వెళ్లిన వారి ప్రాణం నిలిపే శక్తి వైద్యునికే ఉంది. ఈ ప్రాణదాతల కోసం కేటాయించినదే 'డాక్టర్స్ డే'. మన సంప్రదాయాలు, సంస్కృతుల్లో భాగంగా పండగలు ఎలా నిర్వహించుకుంటున్నామో అలాగే ప్రత్యేక దినోత్సవాలను జరుపుకోవాల్సిన అవసరం ఉంది. వీటిద్వారా గత స్మృతులను గుర్తు చేసుకుని దినోత్సవాల ప్రాధాన్యతను భావితరాలకు స్ఫూర్తిగా అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. మానవసేవే పరమావధిగా సాగే వైద్యవృత్తిలో ఎంతగా సేవానిరతి కలిగి ఉంటే అంతటి గొప్ప వైద్యునిగా గుర్తింపు లభిస్తుంది. అలాంటి వారు చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచి కీర్తి పొందుతారు. అలాంటి వ్యక్తే డాక్టర్ బిదన్ చంద్రరాయ్ (బిసిరాయ్). మన దేశంలో వైద్య రంగానికి ఎనలేని సేవలందించారు. వైద్య రంగానికే వన్నె తెచ్చారు. ఆయన జన్మదినం, మరణించిన రోజు ఒకే తేదీ కావడం గమనార్హం. అదే జులై ఒకటి.. ఆయన సేవలకు గుర్తుగా ఆ రోజున డాక్టర్స్‌డే నిర్వహించుకుంటున్నాం.

ప్రతి ఏటా జులై ఒకటో తేదీన డాక్టర్స్ డే నిర్వహించుకుంటున్నాం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అనుక్షణం ఆరోగ్యాన్ని. శారీరక, మానసిక స్థైర్యాన్ని అందించే డాక్టర్‌కు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. ఆ ప్రాణదాతలు పోసే ఊపిరితో గుండెల నిండుగా కృతజ్ఞతలు నింపుకుని పదేపదే గుర్తుచేస్తూ ఉండేందుకు వారికోసం ప్రపంచమంతా ఒక రోజు కేటాయించింది. అదే ప్రపంచ డాక్టర్స్‌డే.

డాక్టర్స్‌డే చరిత్ర

జార్జియాలోని విండార్లో డాక్టర్ చార్లెస్ బి.తల్మండ్ గొప్ప వైద్యుడు. ఆయన రోగుల కోసం చేస్తున్న సేవను చూసి ఆయన భార్య బ్రౌన్‌తల్మండ్ ఆశ్చర్య పోయింది. డాక్టర్లు రోగుల కోసం తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి నిరంతరం వారు పడుతున్న తపన, చేస్తున్న సేవలకు గుర్తుగా వారి గౌరవార్థం సంవత్సరంలో ఒక రోజును కేటాయించింది. వారి సేవలను మననం చేసుకుంటూ కృతజ్ఞతగా శుభాకాంక్షలు చెప్పాలని భావించింది. విండార్లో (మిగతా 2లో)

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ...
నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుచున్న
డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మరియు పట్టణ ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు
దేవి మెడికల్స్
నాగులమాను వీధి,
రాజంపేట.

డా॥ రమేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
ఎల్.ఐ.సి. ఆఫీసు దగ్గర, ప్రొద్దుటూరు రోడ్డు, జమ్మలమడుగు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అవాంతరాలను లెక్కచేయక ఆత్మ విశ్వాసమే
ఆయుధంగా ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న
సహచర వైద్యులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ వి.రామేశ్వరుడు
MBBS MS
Retd DCHS YSR KADAPA
Retd Superintendent Govt Hospital,
Jammalamadugu.

డా॥ వి. కిరణ్ కుమార్
M.S., FMAS
General & Laparoscopic
Surgeon & Diabetologist.

డా॥ యం. హరిక్రిష్ణ
M.B.B.S., DMRD (DNB)
Fellow in Foeti Medicine
(FIMA,BNG)FMF (UK)
Radiologist & Foetal
Medicine Specialist

డా॥ వి. స్వప్న
M.B.B.S., DGO

డా॥ శిల్పా కిరణ్, M.S.,
Opthalmology,
Eye Specialist.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్యవృత్తిలో విశిష్ట సేవలందిస్తూ నిత్యం ప్రజాసేవకే
అంకితమై అందరి మన్ననలు
పొందుచున్న డాక్టర్ మిత్రులకు, ప్రజలకు,
శ్రేయోభిలాషులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు
మా ఆసుపత్రి నందు బిపి, షుగర్, కొలెస్ట్రాల్, ఛాతినొప్పి,
ఆయాసము, గుండెదడ, కాళ్ళవాపు, కళ్ళు తిరగడం, దగ్గు,
అసిడిటి, విషజ్వరాలు వంటి వ్యాధులకు పరీక్షలు, చికిత్సలు కలవు.
24/7 Emergency Services
సంప్రదించు వేళలు :
ఉ॥9 నుండి మ॥ 3 గం॥ల వరకు సా॥5 నుండి రాత్రి 9 గం॥ల వరకు
ఆదివారం : సా॥ 5 నుండి రాత్రి 9 వరకు

డా॥ ఎమ్.ఎల్.ఎన్.ప్రసాద్ రాజు
MD,(Physician), DC (cardiology),
FIDM(Diabetology)
FICCM(critical care)
ఎక్స్ రిజిస్ట్రార్, కేర్ హాస్పిటల్, హైదరాబాద్,
ఎక్స్ కన్సల్టెంట్, జీనియా హాస్పిటల్, హైదరాబాద్,
ఎక్స్ కన్సల్టెంట్, శ్రీ హాస్పిటల్, కడప.
ఆర్ ఆర్ హాస్పిటల్
1/722, ద్వారకానగర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వెనుక,
రైల్వేస్టేషన్ రోడ్డు, సంధ్య సర్కిల్ దగ్గర, కడప.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
తమ సాటి వైద్యులకు,
మిత్రులకు,
వైద్యరంగ నిపుణులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ వేణుగోపాల్ రెడ్డి, MBBS
PHC జిల్లేళమంద
కె.వి.పల్లి మండలం.

వైద్యులకు ఆదర్శం బిసి రాయ్

(మొదటి పేజీ తరువాయి) 1933 మార్చి 30న తొలి డాక్టర్స్ డేను పాటించారు. ఆరోజున గ్రీటింగ్ కార్డులు పంపడం, అసువులు బాసిన డాక్టర్లకు పూలతో నివాళులర్పించటం ద్వారా తొలి డాక్టర్స్ డే నిర్వహించారు. యుఎస్‌లో 1958 మార్చి 30న డాక్టర్స్‌డే పాటిస్తూ ప్రతినిధుల సభ తీర్మానించింది.

మార్చి 30వ తేదీని నేషనల్ డాక్టర్స్‌డేగా పాటించాల్సిందిగా 1990 అక్టోబర్ 30న జార్జిబుష్ చట్టం చేశారు. మన దేశంలో భారత దేశంలో ప్రతి ఏటా జులై 1న నేషనల్ డాక్టర్స్‌డే పాటిస్తున్నాం. ప్రముఖ డాక్టర్ బిదన్‌చంద్ర రాయ్ గౌరవార్థం ఈ రోజును నిర్ణయించారు. ఈయన 1882 జులై 1న బీహార్‌లోని పాట్నా జిల్లాలో ఉన్న బకీంపూర్‌లో జన్మించారు. తండ్రి పేరు ప్రకాష్ చంద్ర. బిసి రాయ్ 14వ ఏటే తన తల్లిని కోల్పోయారు.

అవివాహితుడైన డాక్టర్ బిసి రాయ్ తన ఆస్తులతో పాట్నాలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు దానిని అంకితం చేశారు. 1909–11 మధ్య ఇంగ్లాండ్‌లో వైద్యవిద్య పూర్తిచేసుకుని 1911లో భారతదేశానికి వచ్చి కలకత్తాలోని మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. జాదవ్‌పూర్ టిబి హాస్పటల్. ఆర్‌జి. బార్ వెడికల్ కాలేజ్ , కమలా నెహ్రూ హాస్పటల్, విక్టోరియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పటల్ మొదలగు వైద్య, ఆరోగ్య సంబంధిత సంస్థలను నెలకొల్పి వాటిద్వారా అపారమైన సేవలందించారు. 1926లో ప్రత్యేకంగా మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ పేరుతో వైద్యశాలను ఏర్పాటుచేసి మహిళల కోసం నర్సింగ్ శిక్షణా సంస్థను ఏర్పాటు చేశారు.

రాజకీయ రంగంలో డాక్టర్ బిసి రాయ్

1925లో రాజకీయ రంగప్రవేశం చేశారు. బారక్‌పూర్ అసెంబ్లీ నుంచి పోటీచేసి ప్రముఖుడైన "గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్‌గా" పేరొందిన సురేంద్రనాథ్ బెనర్జీపై గెలుపొందారు. 1922–28 మధ్య కలకత్తా మెడికల్ జర్నల్‌కు సంపాదక బాధ్యతలు నిర్వర్తించారు. 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, కలకత్తా మేయర్‌గా, 1942లో కోల్‌కత్తా విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్సలర్‌గానూ 1943లో మెడికల్

కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రెసిడెంట్‌గానూ ఎన్నికయ్యారు. విద్యావైద్య రంగాల్లో ఆయన సేవలకు గౌరవార్థం 1944లో డాక్టరేట్ పొందారు.

1948 జనవరి13వ తేదీన పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్య మంత్రిగా పదవి చేపట్టారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న వరించింది. భారత ప్రభుత్వం 1962లో జులై1వ తేదీన ఆయన గౌరవార్థం డాక్టర్స్‌డేగా నిర్వహించాలని ప్రకటించింది. 1976నుంచి వివిధ రంగాలలో సేవలందించిన వారికి డాక్టర్ బిసి రాయ్ పేరుమీద అవార్డులను ప్రదానం చేస్తున్నారు. నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు డాక్టర్ బిసి.రాయ్ ఆదర్శ ప్రాయులు. ఆ మహానుభావుని ఆదర్శాలను నేటి వైద్యులు ఆచరించాలని కోరుకుంటున్నాం.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో
పనిచేస్తూ ప్రజలకు నిత్యం
తమ సేవలందిస్తూ
వృత్తే దైవంగా భావించి పని చేస్తున్న
వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
బి. సురేంద్రయ్య, M.Sc
ప్రొప్రైటర్
శ్రీ కృష్ణ మెడికల్ ఏజెన్సీస్
మల్లెలవారివీధి, పీలేరు. సెల్: 934663929, 957307339

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ ప్రజలకు నిత్యం తమ సేవలందిస్తూ
వృత్తే దైవంగా భావించి పని చేస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు
సమీర్
దంత వైద్యశాల
ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా, పీలేరు
ఫోన్: 08584 - 244480, సెల్: 8179372295
డా॥ ఫౌజియా, B.D.S., RIMS
దంత వైద్య నిపుణులు
(కాస్మోటిక్ డెంటల్ సర్జన్)
డా॥ యస్. సమీర్, B.D.S., TNMMU
దంత వైద్య నిపుణులు
(కాస్మోటిక్ డెంటల్ సర్జన్)

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ ప్రజలకు
నిత్యం తమ సేవలందిస్తూ వృత్తే దైవంగా భావించి
పని చేస్తున్న
వైద్యులందరికీ
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు
డా॥ కె. ఇక్బాల్ అహ్మద్ ఖాన్
బి.ఎస్.ఏ హాస్పిటల్ (పెరాలసిస్)
మహల్, కలికిరి మండలం
సెల్: 9440187066
చలపతి
శ్రీ శ్రీనివాస ప్రథమ చికిత్సాలయం
పాతబస్టాండ్, సదుం రోడ్, పీలేరు
సెల్: 9441646387

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చాపాడు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్

ప్రజాశక్తి -చాపాడు

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ సూచించారు. ఇప్పటి వరకు ప్రజలను ఇబ్బంది పెట్టిన కరోనా తగ్గుముఖం పట్టిందని అయినప్పటికీ ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. వ్యాక్సిన్ తప్పక వేయించుకోవాలని, మాస్కులు ధరిస్తూ, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. 60 సంవత్సరాలు పైబడిన (మిగతా 3లో)

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తు
ప్రజలకు తమ సేవలను
అందిస్తూ వృత్తినే దైవంగా భావించి పనిచేస్తున్న
వైద్యులందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
ద్వారకానగర్, కడప.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ ప్రజలకు నిత్యం తమ
సేవలందిస్తూ వృత్తే దైవంగా భావించి పని చేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పీలేరు పట్టణ ప్రజలకుశుభవార్త!
చరణ్ దంత వైద్యశాల నందు ప్రభుత్వ ఉద్యోగులకు,
పెన్షనర్లకు, EHS, జర్నలిస్టులకు WJHS
సదుపాయం కలదు.
EHS /WJHS
CASHLESS TREATMENT
మీ చిరు నవ్వు
మా బాధ్యత
చరణ్
దంత వైద్యశాల
Laser and Implant Centre
డా॥ సి. చరణ్ కుమార్ రెడ్డి
M.D.S., FCCS
డా॥ సి. సుచిత్ర చరణ్
M.D.S.
సి. వెంకటరమణారెడ్డి (C.V. Reddy)
Advocate
2-2/99, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఆఫీస్ రోడ్డు, పీలేరు,
అన్నమయ్య జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 08584-244214

ముందస్తుగా డయాబెటిస్ నివారణ, జాగ్రత్తలు

ప్రముఖ షుగర్ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.శ్రీలక్ష్మి

ప్రీ డయాబెటిస్ అంటే ఏమిటి

రక్తంలో షుగర్‌ని సమతుల్యం చేసి అవసరానికి షుగర్ అందుబాటులో ఉండేలా చేయడంలో ఇన్సులిన్ అనే హార్మోన్ ప్రధాన పాత్ర వహిస్తుంది. ఇన్సులిన్ అనే హార్మోన్ మన శరీరంలో ఫాంక్రియాజ్ గ్రంధిలోని బీటా సెల్స్ నుంచి ఉత్పత్తి చేస్తుంది. శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గిన లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్ శరీరకణాలలోకి వెళ్లకపోవడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ పెరుగుతాయి.

ప్రీ డయాబెటిస్

ప్రీ డయాబెటిస్ అనగా రక్తంలో షుగర్ లెవెల్ ఉండాల్సిన విలువల కన్నా కొద్దిగా ఎక్కువగా ఉండడం. (బార్డర్ లెవెల్స్) దేశంలో కానీ, ప్రపంచంలో గాని భారీ సంఖ్యలో ప్రీ డయాబెటిస్ దశలో ఉన్నవారు ఎక్కువగా ఉన్నారు. దీనికి కారణం ప్రీ డయాబెటిస్‌లో ఎలాంటి లక్షణాలు కనిపించకపోవడం.

ప్రీ డయాబెటిస్ ఎవరికి ఉండవచ్చు

కుటుంబంలో ఎవరికైనా టైప్-2 షుగర్ ఉన్నచో, అధిక బరువు (స్థూల ఖాయం), వయస్సు 30 సంవత్సరాలు పైబడి ఉండడం. పిసిఒడి (పాలి సెస్టిక్ ఒవేరియన్ డిసీస్) జిడిఎం (జస్ట్ రేషనల్ డయాబెటిస్) హిస్టరీ ప్రెగ్నెన్సీలో డయాబెటిస్ ఉండడం.

ప్రీ డయాబెటిస్ గుర్తించకపోవడం

ప్రీ డయాబెటిస్ దశను గుర్తించకపోవడం వలన, తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల, శరీరంలో షుగర్ విలువ పెరిగి టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. షుగర్ ఎక్కువైనా, తక్కువైనా లక్షణాలు

రక్తంలో షుగర్ లెవల్స్ ఎక్కువ మోతాదులో పెరగడం వల్ల త్వరగా అలసిపోవడం, దాహం వేయడం, మూత్ర విజర్జన, ఎక్కువ ఆకలి అవడం, కొందరిలో అరికాళ్లు తిమ్మిర్లు, మంటలు ఉంటాయి. మరి కొందరిలో అకాంథోసి స్నైగ్రికెన్స్, అక్కడ కృడ బాహ్య శరీరం దలసరై మడతలు పడటం, మోకాళ్లు వెనుక భాగం,మోచేతులు, మోడమీద, చంకలో చూస్తాం. కొందరిలో నిద్రలేమి ఉంటుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు: రోజూ 45 నుంచి ఒక గంట వరకు బ్రిస్క్ వాక్, యోగా చేయాలి.

ఆహారపు అలవాట్లలో మార్పులు

చెక్కర, సీట్లు, పాలిస్‌రైస్ తినడం తగ్గించాలి. ఎక్కువగా ఫైబర్‌రిచ్‌ఫుడ్ అంటే ఒడ్స్, తృణధాన్యాలు, పనిలో ఒత్తిడిని తగ్గించుకోవడం, తగ్గిన మోతాదులో నిద్ర పోవడం.

ఒబెసిటి/ అధిక బరువు

ఒబెసిటి, అధిక బరువు ఉండటం వల్ల షుగర్, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, గండె వ్యాధులు రావటానికి దోహదపడతాయి. తగిన జాగ్రత్తలు పాటించి బరువు తగ్గటం వల్ల ప్రీ డయాబెటిస్ వ్యాధి తగ్గిపోతుంది. పూర్తిగా నార్మల్ అయ్యే అవకాశాలు ఎక్కువ. పైజాగ్రత్తలు పాటించడవం వల్ల ప్రీ డయాబెటిస్ వ్యాధి పూర్తిగా నయమవుతుంది.

30-35 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ, తరచూ రక్తపరీక్షలు అనగా ఎఫ్‌బిఎస్, పిపిబిఎస్, హెచ్‌బిఎ-1-సి, ఒజిటిటి, కొలెస్ట్రాల్ వంటి రోటీన్ పరీక్షలు చేయించుకోవాలి. బిపి తగ్గించుకోవాలి. డాక్టర్ సలహాలు, సూచనలు పాటించాలి.

ప్రజాశక్తి - కడపఅర్బన్

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అవాంతరాలను లెక్కచేయకుండా ఆత్మవిశ్వాసంను ఆయుధంగా ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
నందలూరు, అన్నమయ్య జిల్లా.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ ప్రజలకు నిత్యం తమ సేవలందిస్తూ వృత్తే దైవంగా భావించి పని చేస్తున్న వైద్యులందరికీ, మండల ప్రజలకు, అధికారులకు, నాయకులకు, డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
నందలూరు, అన్నమయ్య జిల్లా.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(2వ పేజీ తరువాయి) వారికి ఇప్పటికే పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ పూర్తిచేశామని, 45 సంవత్సరాలు పైబడిన వారికి 90 శాతం పైగా వ్యాక్సినేషన్ పూర్తయిందన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న తల్లులకు 70 శాతం వ్యాక్సిన్ పూర్తయిందన్నారు. ఇంకా మిగిలి ఉన్న వారు సచివాలయాలలో తమ సిబ్బంది వద్ద వ్యాక్సిన్ వేయించుకోవాలి అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో కొత్త నీరు వచ్చి చేరే అవకాశం ఉండడం వలన సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో తక్కువ బరువు ఉన్న చిన్నారుల కోసం కంగారు మదర్ కేర్ పథకం అమలులో ఉందని ఆశా కార్యకర్తల వద్ద ఈ పథకానికి సంబంధించి కిట్టు అందుబాటులో ఉంటుందన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ సిరప్ ను ప్రతి బుధ, శని వారాలు 1 ఎంఎల్ ఆశాలు అందిస్తున్నారన్నారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్న వారు వెంటనే వైద్య సిబ్బందికి తెలియ జేయాలని, అవసరమైతే తమను కలవాలని పేర్కొన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్యవృత్తిలో విశిష్ట సేవలందిస్తూ, నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుతున్న డాక్టర్ మిత్రులకు, ప్రజలకు మరియు శ్రేయోభిలాషులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ సి.నిస్సార్ అహమ్మద్
M.B.B.S., M.D.,(Pediatrics)
చిన్నపిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు, రాయచోటి.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్యవృత్తిలో విశిష్ట సేవలందిస్తూ, నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుతున్న డాక్టర్ మిత్రులకు, ప్రజలకు మరియు శ్రేయోభిలాషులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ఎమ్. జకరయ్య
RMP వైద్యులు, జమ్మలమడుగు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తు ప్రజలకు తమ సేవలను అందిస్తూ వృత్తినే దైవంగా భావించి పనిచేస్తున్న వైద్యులందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
కన్నెలూరు - నాగులకట్ట, జమ్మలమడుగు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అవాంతరాలను లెక్కచేయక ఆత్మ విశ్వాసమే ఆయుధంగా ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న గౌరవ డాక్టర్లకు మరియు శ్రేయోభిలాషులకు నమస్సులతో... డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ జి. రెడ్డన్న
కంటి వైద్య అధికారి, రాయచోటి.

జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాకమెత్తుకుంది
ధనస్వామ్య వర్గమ్ములు
నినదించే దినవార్తల
సరిదిద్దుచు జనావళికి
సత్యముచాటే గొంతుక
శ్రామిక
జనశ్రేయస్కర
సామ్య సంఘ
సంస్థాపక
ప్రజాశక్తి
దినపత్రిక

- డా॥ ఆరుద్ర



గ్లోబలైజేషన్

అద్దేపల్లి రామమోహన్ రావు

'అంతర్జాతీయ వ్యాపార
తుఫానులో
సొంత ముద్ర చెరిగిపోయిన
వింత వస్తువును నేను
మనిషి స్థానంలో
వస్తువునారాధిస్తున్న
కొనుగోలు దారుణ్ణి నేను
నిన్న నేను నా అవసరానికే
వస్తువులు కొన్నాను
నేడు నేను నా స్థాయి
కోసం వస్తువులు
కొంటున్నాను
రేపు నేను ఒక వస్తువుని
కావడం కోసం
జీవితాన్ని అమ్ముకుంటాను'

గురుజాడ అప్పారావు

'మనిషి చేసిన రాయిరప్పకి
మహిమ కలదని
సాగిమొక్కుచు
మనుషులంటే రాయి
రప్పల
కన్న కనిష్టం
గాను చేస్తావేల బేలా
దేవుడెకడో దాగెనంటూ
కొండకోనల వెతుకులాడే
వేలా?
కన్ను తెరిచిన కనబడడో
మనిషి మాత్రుడి
యందులేడో
యెరిగి కోరిన కరిగి
యీడో ముక్తి?

రక్తదానం - అవగాహన

చిన్న దెబ్బ తగిలినా మన శరీరం నుండి బయటకు తొంగి చూసేది రక్తం. దాని విలువను నేటి ఆధునిక యుగంలో కూడా పూర్తిగా గుర్తించడం లేదు. నిజానికి ప్రకృతిలో అత్యంత విలువైనదేది అన్న ప్రశ్నకు సమాధానం రక్తమేనని సమాధానం వస్తుంది. కారణం ఇప్పటికీ రక్తానికి పూర్తిస్థాయిలో ప్రత్యామ్నాయం లేదు. ఏ ఫ్యాక్టరీలోనూ తయారవదు. ఈ రక్తాన్ని ఉత్పత్తి చేసే శక్తి, సామర్థ్యం కేవలం మానవ దేహానికి మాత్రమే ఉంది. అందుకే రక్తం చాలా అపూర్వమైనది. అపురూపమైనది. ఆకలైన వాడికి అన్నం పెడితే ఆకలి తీరుతుంది. అదే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం దానం చేస్తే వారి ప్రాణం నిలుస్తుంది. కాబట్టి అన్ని దానాల కన్నా మిన్న అయినది రక్తదానం. రక్తదానం చేయడమంటే మన ద్వారా మరో కొంతమందికి ప్రాణదానం చేయటమే. అయితే నేటికీ ఈ రక్తదానం విషయంలో ఎన్నో అపోహలు, మరెన్నో అనుమానాలు ఉన్నాయని చిగురుపాటి మంజువాణి వరప్రసాద్ లయన్స్ డిస్ట్రిక్ట్ 324 సి4 బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తెలిపారు.

ఎవరికైనా క్లిష్టమైన ఆపరేషన్లు చేయాల్సి వచ్చినా, ఎవరైనా రక్త సంబంధ వ్యాధులతో బాధపడుతున్న, ప్రమాదంలో క్షతగాత్రులైనా ముందుగా అత్యవసరంగా అవసరమయ్యేది రక్తం. చాలా సందర్భాల్లో మనం చూస్తూ ఉంటాం, వింటూ ఉంటాం. చాలా రక్తం పోయింది రక్తం ఎక్కించాలని లేకపోతే ప్రాణాలకే ప్రమాదం అని, రక్తం ఎక్కించకపోతే కాపాడటం అసాధ్యమని డాక్టర్లు చెబుతుంటారు. నేడు హాస్పిటల్స్‌కి వెళ్తే ప్రతి పదిమంది కేసుల్లో ఒకరికి రక్తం ఎక్కించాల్సి వస్తుందని అంతర్జాతీయ సంస్థలు అంచనా వేశాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ 1997లో ఆసియా దేశాల్లో రక్తం అవసరం, అందుబాటులో ఎలా ఉంటుందన్న సర్వే జరిపింది. ఈ సర్వే ప్రకారం మన దేశంలో ఏడాదికి 90 లక్షల యూనిట్ల రక్తం అవసరమవుతుండగా కేవలం 30 లక్షల యూనిట్లే లభ్యమవుతోందని లెక్క తేల్చింది. అందులో కూడా 40 శాతం మాత్రమే స్వచ్ఛంద రక్తనాళాల ద్వారా లభిస్తుంది. మిగతాది రోగుల బంధువుల ద్వారా లేదా డబ్బు తీసుకుని రక్తదానం చేస్తున్న వారి ద్వారానే లభిస్తుంది. సర్వే జరిపి ఇన్ని సంవత్సరాలవుతున్నా పరిస్థితుల్లో ఎలాంటి మార్పూ లేదు. ప్రాణాధారమైన రక్తం అవసరం. ఇంకా పెరుగుతున్న రక్తదానం చేసేందుకు మనలో చాలా మంది ముందుకు రావటంలో వెనుకడుగువేస్తున్నారు. ఈ ఉదాసీనతకు కారణం ఏమిటి? రక్తం ఆవశ్యకతను, ప్రాముఖ్యాన్ని మనం గుర్తించలేకపోవడమే. చాలా మందికి అపోహలు, అపనమ్మకాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రక్తదానం పైన అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రక్తదానానికి ముందు తరువాత ఎలా ఉంటుంది

రక్తదానం చేసే రోజు మామూలుగా ఎప్పటిలాగానే ఆహారం తీసుకోవాలి. రక్తాన్ని తీసుకోవడానికి ముందు డాక్టర్లు మన వ్యక్తిగత సమాచారాన్ని అడిగి తెలుసుకుంటారు. మన ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకునేందుకు నాడి చూస్తారు. రక్తపోటు, శరీర ఉష్ణోగ్రత, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం కొలుస్తారు. మనం ఏవైనా మందులు వాడినా, వాడుతున్నప్పుడు డాక్టర్‌కు చెప్పాలి. అన్నీ సరిచూసిన తరువాతే రక్తం తీస్తారు. రక్తం, ఇచ్చిన అనంతరం కొద్దిసేపే అక్కడే విశ్రాంతి తీసుకోవాలి. ఆ తరువాత 24 గంటల పాటు నీరు పళ్ల రసాలు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలి. ఒక గంట సేపే వాహనం నడపరాదు. ఖాళీ కడుపుతో గానీ, కడుపు నిండా గానీ తిని ఇవ్వకూడదు.

ఎవరైనా చేయవచ్చు

18 సంవత్సరాల నుండి 60 ఏళ్ల మధ్య వయసు ఉండి 45 కేజీల బరువున్న ఆరోగ్యవంతులైన వారు ఎవరైనా రక్తదానం చేయవచ్చు. మధుమేహం గుండె జబ్బులు వంటివి లేనివాళ్లు, రక్తపోటు నార్మల్‌గా ఉన్నవాళ్లు రక్తదానం చేయడం ఉత్తమం. ఆరోగ్యవంతులు ఫ్లూ జ్వరం, మలేరియా, టైఫాయిడ్ వంటివి లేని రోజున రక్తదానం చేయాలి. మరీ ముఖ్యంగా ఆస్పిరిన్ వంటి మందులేవీ తీసుకోకూడదు. ఒకసారి రక్తదానం చేసిన వాళ్లు తిరిగి 3 నెలలకు మళ్లీ రక్తం ఇవ్వొచ్చు.

ఎవరు చేయకూడదు?

1. హెపటైటిస్‌లో (బి,ఎ,సి) బాధపడిన వాళ్లు రక్తదానం చేయరాదు. వీరి రక్తం ద్వారా హెపటైటిస్ వైరస్ ఇతరులకు సోకే అవకాశం ఉంది. ముందు జాగ్రత్త చర్యగా హెపటైటిస్‌తో బాధపడిన వారి సన్నిహితులు ఓ ఏడాది పాటు రక్తం ఇవ్వకుండా ఉంటే మంచిది.
2. సిఫిలిస్, గనేరియా వంటి సుఖవ్యాధులున్నవారు రక్తదానం చేయరాదు.
3. హెచ్ఐవి పాజిటివ్ (ఎయిడ్స్) ఉన్నవాళ్లు ఎక్కువ మందితో లైంగిక సంబంధాలున్న వాళ్లు. స్వలింగ సంపర్కులు, మాదకద్రవ్యాలు సేవించేవాళ్లు, సెక్స్ వర్కర్లు ఇవ్వకూడదు.

ఎంత రక్తం శరీరంగా నుండి తీస్తారు?

ఆరోగ్యవంతులైన వ్యక్తి శరీరంలో 5 నుండి 6 లీటర్ల రక్తం ఉంటుంది. సాధారణంగా రక్తదానం చేసేటప్పుడు దాత బరువును బట్టి 300 మిల్లీ లీటర్ల నుండి 400 మిల్లీ లీటర్లు మాత్రమే తీస్తారు. కాబట్టి రక్తదానం చేసినప్పుడు మన నుండి తీసేది మన శరీరంలోని మొత్తం రక్తంలో 8 శాతం మాత్రమే ఎంత రక్తదానం చేస్తామో అదంతా దాదాపు వెంటనే మన శరీరం సమకూర్చుకుంటుంది.

మొత్తంగా 24 నుండి 72 గంటల్లో మన శరీరం పూర్తిస్థాయి రక్తం చేకూరుతుంది. రక్తదానం చేయడం వల్ల మనకు ఎలాంటి నష్టం ఉండదు. కాబట్టి ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన పనిలేదు. సంవత్సరానికి 4 సార్లు నిస్సంకోచంగా రక్తదానం చేయవచ్చు. ◆

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్యవృత్తిలో విశిష్ట సేవలందిస్తూ నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుచున్న డాక్టర్ మిత్రులకు, ప్రజలకు, శ్రేయోభిలాషులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ఎస్.ఎం.డి.షఫినాయక్
ప్రథమ చికిత్స వైద్యులు
డాక్టర్ సెల్ రాజంపేట పార్లమెంట్
టిడిపి ప్రధాన కార్యదర్శి, లక్కిరెడ్డిపల్లి.
ఎస్. దర్బార్ బాషా
ప్రథమ చికిత్స వైద్యులు
లక్కిరెడ్డిపల్లి.

రాయలసీమ దంత వైద్యశాల
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అవాంతరాలను లెక్కచేయకుండా ఆత్మవిశ్వాసంను ఆయుధంగా ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మా సిబ్బందికి, ప్రజలందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు
మా ప్రత్యేకతలు :
★సింగిల్ సిట్టింగ్, రూట్‌కెనాల్ సౌకర్యం ★ఫిక్స్‌డ్ సిరామిక్ దంతములు కట్టుట. ★నొప్పి లేకుండా జ్ఞానదంతములు తీయుట. ★నోటి దుర్వాసనకు, చిగుళ్ల నుండి రక్తం కారుటకు ప్రత్యేక చికిత్సలు. ★శాశ్వత దంతాలను అమర్చడం. ★ఎత్తుపళ్ళకు క్లిప్ అమర్చడం. ★అన్ని రకాల దంత వైద్యము చేయబడును.

డా॥ ఎ.కరుణాకర్‌రెడ్డి
B.D.S., F.A.G.E.,
డెంటల్ సర్జన్ & ఇంప్లాంటాలసిస్ట్.
నాగులమానువీధి, రాజంపేట. సెల్: 9985254000, 08565-251116.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ నిత్యం ప్రజాసేవకు అంకితమై అందరి మన్ననలను పొందుతున్న డాక్టర్ మిత్రులకు, అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

గంటా నాగరాజ
శ్రీ సాయి అపోలో మెడికల్స్
పోలీస్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కలకడ మండలం.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ...
నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుచున్న
డాక్టర్ మిత్రులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ నీలోఫర్ బేగమ్
సూపరింటెండెంట్,
సిహెచ్‌సి, లక్కిరెడ్డిపల్లి.
డా॥ రెడ్డికీర్తి
బి.డి.ఎస్.,
సిహెచ్‌సి, లక్కిరెడ్డిపల్లి.
డా॥ భరణికుమార్
ఎం.బి.బి.ఎస్.,ఎం.ఎస్.,
నైట్‌సార్ట్, సిహెచ్‌సి, లక్కిరెడ్డిపల్లి.
డా॥ భరత్‌కుమార్
ఎం.బి.బి.ఎస్.,
సిహెచ్‌సి, లక్కిరెడ్డిపల్లి.

ప్రజాశక్తి స్వాగత గీతిక

"ప్రజాశక్తి" దినపత్రిక
నిజ కమ్యూనిజ వేదిక
శ్రామిక జన శ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ధన స్వామ్య వర్గమ్ములు
నినదించే దిన వార్తల
సరిది ద్దుచు జనావళికి
సత్య ముచాటే గొంతుక
గణతంత్రము పేరు చెప్పి
గద్దెలెక్కి గద్దించే
అధినాధుల అవినీతిని
హడలగొట్టు అక్లేసిక
చెదరగొట్టు ఝుర్ఝూత్రిక
వస్తున్నది వస్తున్నది
వాస్తవాన్ని తెస్తున్నది
ప్రఖ్యాపన మార్క్సీయము
వ్యాఖ్యానము చేస్తున్నది
నడుం కట్టి తుడుంకొట్టి
నవ మార్గం వేస్తున్నది
సుత్తిపట్టి కొడవలెత్తి
శభరావం చేస్తున్నది
జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాక మెత్తుకుంది

- ఆరుద్ర

వయసుతో పాటూ మోకాళ్ల నొప్పులు

ప్రముఖ మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి

ప్రజాశక్తి – కడప అర్బన్

నేటి జీవన శైలిలో మోకాళ్ల నొప్పులతో బాధపడేవారి సంఖ్య రోజు రోజుకు అధికమవుతున్నది. వయసుతో పాటు నొప్పులు వస్తున్నాయి. అధికశాతం మందికి వయసుతోపాటు కీళ్ల అరుగుదల వల్ల మోకాళ్ల నొప్పులు వస్తాయి. ఆధునిక జీవనశైలిలో తక్కువ వయసువారు కూడా ఈ సమస్యలతో బాధపడుతున్నారు. మోకాళ్ల నొప్పి వల్ల కదలికలు తగ్గడం, రోజువారి పనులకు ఆటంకంగా ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మోకాళ్ల నొప్పులకు అస్టియో అర్థరైటీస్ ప్రధాన కారణం. డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ మోకాళ్లు, కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి ప్రజాశక్తితో మాట్లాడారు. వ్యాధి ముదరకముందే తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా తీవ్రమైన పరిణామాల నుంచి బయటపడవచ్చు.

బరువును అదుపులో ఉంచుకోవాలి : అధిక బరువువల్ల మోకాళ్లపై పడి త్వరగా మోకాళ్లలో అరుగుదల వచ్చే అవకాశం ఉంది. బరువును (బిఎంఐ 25 కన్నా తక్కువ) అదుపులో ఉంచు కోవడం ద్వారా మోకాళ్ల నొప్పులు అధికం కాకుండా ఉండును. అధిక బరువును తగ్గించు కుంటూ పోవడం ద్వారా 3 నుంచి 4 రెట్ల ఒత్తిడిని మోకాళ్లపైన తగ్గించవచ్చని శాస్త్రీయ పరిశోధనలు నిరూపిస్తున్నాయి.

నడక మంచిదే...: రోజు కొంత సమయం నడవడం వల్ల గుజ్జు, కార్టిలేజ్‌కు తగిన పోషక పదార్థాలు అందడం ద్వారా కీళ్లు పదిలంగా ఉంటాయి. మోకాళ్ల నొప్పులు తగ్గి కదలికలు పెరిగే అవకాశం ఉంటుంది. నడక వల్ల కీళ్ల చుట్టూ ఉన్న కండరాలు, ఎముకలు బలపడి కీళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

అనువైన బూట్లు దరించి నడవడం : కాలికి సరిపడే సైజులో, సున్నితంగా, బరువుతక్కువగా ఉండే బూట్లు ధరించాలి. దీని వల్ల కాలికి అలైన్‌మెంట్, బ్యాలన్స్ చేకూరి కండరాలు, ఎముకలకు సౌకర్యవంతంగా ఉంటుంది.

వ్యాయమం...: కీళ్ళ చుటూ ఉన్నర కండరాలు సాగుదల (స్ట్రెచింగ్), బలోపేతం (స్ట్రెంతనింగ్) వ్యాయామాలు చేయడం వలన కీళ్ళు బలం పెరుతుంది. నొప్పితగ్గి కదలికలు మెరు గుపడతాయి. క్వాడ్రిసెప్స్ అనే వ్యాయామాల వల్ల కీలు ఆరోగ్యం మరింత మెరుగవుతుంది. వీటితో పాటు ఈత, సైకిలింగ్, యోగా వంటి వ్యాయామాలు కూడా కీళ్ల నొప్పులు తగ్గడానికి తోడ్పడతాయి. వ్యాయామాలు ప్రారంభించేముందు వామప్ (సూక్ష్మ) వ్యాయామాలు చేయడం వల్ల కీళ్లపైన, కండరాలపైన ఒకే సారి బరువుపడే అవకాశం తగ్గి వ్యాయామాలు చేసేటప్పుడు సౌకర్యవంతంగా ఉంటుంది. బద్ధకం వదులుతుంది.

సమతుల్య ఆహారం : ఆంటి ఆక్సిడెంట్స్ అధికంగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. దీనివల్ల బరువు నియంత్రణ జరిగి కీళ్ల ఆరోగ్యం పెరుగుతుంది.

ఇంట్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు : మోకాలిపైన ఒత్తిడి కలగకుండా ఉండేటట్లు స్వతహాగా ఇంట్లో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నేలపై కూర్చోవడం ముఖ్యంగా పద్మాసనం వేయడం, మెట్లు అధికంగా ఎక్కడం తగ్గించాలి. ఎత్తుగా ఉన్న టాయిలెట్ వాడాలి.

మోకాలికి ప్రమాదాలు జరిగినప్పడు: అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాథమిక చికిత్స నిమిత్తం ఐస్ పెట్టాలి. చికిత్స తరువాత నొప్పి, వాపు, తడబడడం వంటివి కొనసాగుతూనే ఉంటే ఎముకలు, కీళ్ల వ్యాధినిపుణులను సంద్రించాలి. లేనిపక్షంలో భవిష్యత్తులో వాటి ప్రభావం వల్ల కలుగు అరుగుదల త్వరగా సంభవిస్తుంది.

మోకాళ్ల సమస్యలతో బాధపడేవారు మారుతినగర్, సోనోవిజన్, రాజీవ్ మార్గ్‌రోడ్డులో ఉన్న విద్యాసాగర్ ఆర్థోపెడిక్ అండ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్‌లో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 7337003322, 7661893909 నంబర్లు పోన్ చేయవచ్చన్నారు.

సన్నగిల్లుతున్న కుటుంబ వైద్యుల సంస్కృతి

నేటి సమాజంలో కుటుంబ వైద్యుల సంస్కృతి సన్నగిల్లడం ఆందోళన కలిగించే విషయం. మన కుటుంబానికి దగ్గర, మన గురించి సంపూర్ణంగా తెలిసిన, మనకు అందుబాటులో ఉండటమనేది ఎల్లవేళల శ్రేయస్కరం. నేటి ఆధునిక పరిస్థితులలో ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే సూపర్ స్పెషాలిటీ వైద్యుని దగ్గరకు వెళ్తున్నారు. దీని వల్ల ఈ సమస్య ఆ వైద్యుని పరిధి లేకపోయినప్పటికీ కొన్ని పరీక్షలు చేయాల్సి వస్తున్నది. ఆ తర్వాత గాని ఆ సమస్యకు సంబం ధించిన వైద్యునికి రెఫర్ చేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియలో అనవ సరంగా డబ్బు వ్యయం చేయడం, కాలయాపన కావడం జరుగు తోంది. అదే మన కుటుంబ వైద్యుడు ఉన్నట్లయితే తన పరిధిలో సాధా రణంగా వచ్చే చిన్న చిన్న సమస్యలు చికిత్స చేయడం, తన పరిధి దాటిన సమస్య అయితే వెంటనే దానికి సంబంధించిన స్పెషలిస్టుకు రెఫర్ చేసి మనకు మంచి జరిగేటట్లు చేయడం జరుగు తోంది. అధిక వ్యయంతో ప్రాచీన వైద్యసేవలున్న నేటి పరిస్థితులలో వైద్యులను నిందించడం రాకుండా ప్రజల్లో ఈ విషయంలో అవగాహన పెంచు కోవాలి. రోగాలు వచ్చినపుడు కాకుండా ముందే అన్ని విషయాల పట్ల అన్ని వయసుల వారు అవగాహన తప్పని సరిగా పెంచుకోవాలి.

దీర్ఘకాలికంగా మనల్ని కృంగదీసే అనేక దీర్ఘకాలిక రుగ్మ తలు రావడానికి ప్రధాన కారణాలు మానసిక ఒత్తిడులు, వాతావరణ కాలుష్యం, దుర్వ్యసనాలు. వీటిలో వ్యసనాలకు బానిసలు కావడం, వాటి నుంచి బయటపడటం ప్రజల పరిధిలోనివి. అయి నప్పటికీ, ప్రభుత్వాలు కూడా పొగాకు, మద్యపానంను నిషేధించడం చాలా అవసరం. వీటిని కేవలం ఆదాయ వనరులుగా మాత్రమే ప్రభుత్వాలు చూస్తున్నాయి. కాని వాస్తవంగా గణాంకాలను చూస్తే పొగాకు, మద్యం ఉత్పత్తులు, అమ్మకాల వల్ల ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం కన్నా అనేక రెట్లు ఎక్కు వగా పొగాకు, మద్యపానం వల్ల వ్యాధులకు గురవుతున్న ప్రజల వైద్యానికి ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదే ఎక్కువగా ఉంది. ఆవేశాలను, అసూయలను దూరం చేసుకోవడం ఇతరులతో పోల్చుకొనకుండా సంతృప్తికరమైన జీవనం కొనసాగించడం వల్ల మానసిక ఒత్తిడులను తగ్గించుకోవచ్చు.

అనేక వేల సంవత్సరాల కిందట స్వతహాగా దర్శించి అను భూతి చెంది అనేక యోగ ప్రక్రియ లను మన రుషులు, యోగులు మానవాళికి అందించారు. ఈ ప్రక్రియలు నేటి ఆధునిక జీవితంలో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ పరిష్కారాన్ని చూపిస్తున్నారు. మన యోగులు చెప్పిన విషయాన్నీ నిజాలేననీ, నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అనేక శాస్త్రీయ పరిశోధనల వల్ల తెలుస్తున్నది. యోగాలో భాగమైన ప్రాణాయామం సాధాన చేయడం వల్ల పారాసింపొథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితం చెంది, స్ట్రెస్ హార్మోనుల స్థాయి తగ్గి క్రమంగా అన్ని రకాల వల్ల ఒత్తిడులు తగ్గిపోయి రోగాలు నయమయ్యే పరిస్థితులు ఉన్నాయి. యోగాసనాలు, సూర్యనమస్కారాలు వల్ల ప్రపంచంలో ఏ శారీరక వ్యాయామాలకన్నా తక్కువ సమయంలో ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా శరీరానికి వ్యాయామం జరగడమే కాకుండా, మానసికంగా భావోద్వేగాలపరంగా అనేక సానుకూల మార్పులు జరుగుతాయి.

ఆరోగ్యం విషయంలో రాబోయే కాలంలో మరింతగా ఎక్కువ సమస్యలకు గురయ్యే పరిస్థితులు కనపడుతున్నాయనీ, వీటి బారిన పడకుండా ఉండాలంటే బాల్యంలోనే బలమైన పునాదులు పడాలి. ఆహార నియమాలతో పాటు యోగా, ప్రాణాయామాలు జీవితంలో ఒక ప్రధాన భాగమైతే శరీరం వ్యాధిగ్రస్తం కాకుండా నిండు నూరేళ్లు చల్లగా ఉంచవచ్చు.

– డాక్టర్ కె.కల్పన, వైద్యులు,
ప్రముఖ యోగా థెరపిస్టు.

ఫిజియోథెరపీతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం

డాక్టర్ నాగ ఆంజనేయులు

రాజంపేట రూరల్ : ఫిజియోథెరపీతో దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేయ వచ్చని ప్రముఖ ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్.నాగ ఆంజనేయులు పేర్కొన్నారు. మందులు వాడకుండా ప్రత్యేక వ్యాయామ పరికరాల ద్వారా ఎటువంటి దుష్ఫలితాలు లేకుండా వ్యాధులను నయం చేసేందుకు ఫిజియోథెరపీ ఉపయో గపడుతుందన్నారు. పట్టణంలోని బాలాజీ ఫిజియోథెరపీ క్లినిక్‌లో శుక్రవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. దీర్ఘకాలిక కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, కండరాల బలహీనతలు, నడుము నొప్పులు, బెణుకులు, పక్షవాతం, నరాల బలహీనత, మూతివంకర, మోచేతి నొప్పులు తదితర వ్యాధులకు సరైన చికిత్స ఫిజియోథెరపీతో చేయవచ్చని చెప్పారు. చిన్నపిల్లలో వచ్చే బుద్ధిమాంద్యత సెరిబ్రల్ పాల్సికి అతి తక్కువ ఖర్చుతో సులువుగా చికిత్స చేయ వచ్చని తెలిపారు. కీళ్ల నొప్పులు(అర్థరైటీస్), షుగర్‌వ్యాధిగ్రస్తులు, అధిక బరువు ఉన్నవారు, ఇంటి పనులు అధికంగా చేసే వారికి, ఎక్కువసేపు కూర్చొని వంగి నిలబడి పనిచేసే వారికి, కీళ్లల్లో వచ్చే నొప్పులకు పూర్తి స్వస్థత చేకూరుతుందని అన్నారు. మెడ, నడుము నొప్పులు (స్పాండిలైటీస్, సయాటికా) స్త్రీలలో కాన్పు తర్వాత వచ్చే నడుము నొప్పి, స్థూల కాయలకు, అధికబరువును ఎత్తే వారికి, ఫ్యాక్టరీలలో పని చేసే వారికి, ఆఫీసుల్లోనూ, కంప్యూటర్ ముందు ఎక్కువసేపు కూర్చునే వారికి, నడుము లేదా మెడ వద్ద వెన్నుపూసలో నరముల ఒత్తిడి వలన నొప్పి, చేతులు, కాళ్లు లాగినట్లు, తిమ్మిర్లు ఎక్కడం వంటి వాటికి ఫిజియోథెరపీ బాగా పనిచేస్తుందన్నారు. సర్జరీ అవసరం లేకుండా ఫిజియోథెరపీతో చికిత్స పొందవచ్చని తెలిపారు.

ఆక్యుపంక్చర్ వైద్యంతో... ఆరోగ్యవంతమైన జీవితం

– సీనియర్ ఆక్యుపంక్చరిస్ట్, ఫిజియోథెరపిస్ట్ అండ్ ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్ డాక్టర్ గిరీష్ దేవపురం

కడప అర్బన్: ఆక్యుపంక్చర్ వైద్యంతో... ఆరోగ్యవంతమైన, సు:ఖమయమైన జీవితాన్ని కొనసాగించవచ్చని సీనియర్ ఆక్యుపంక్చరిస్ట్, ఫిజియోథెరపిస్ట్ అండ్ ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్ డాక్టర్ గిరీష్ దేవపురం అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. తమ ఆసుపత్రిలో ఆక్యుపంక్చర్, ఫిజియోథెరపీ, వెయిట్‌లాస్, డైట్, న్యూట్రిషన్ ప్రత్యేకతలన్నారు. వీటితో పాటు నడుము, మెడ, మోకాలు, మడమ, ఆస్టియో ఆర్థరైటీస్, రుమటైడ్ ఆర్థరైటీస్, సయాటిక, భుజం, టెన్నిస్ ఎల్బో, ఆంకిలోజింగ్ స్పాండిలోసిస్, మైగ్రేన్, తలనొప్పి, పక్షవాతం, పారాప్లీజియా, ఫేషియల్ పాల్సీ (బెల్స్ పాల్సీ), ఫుట్‌డ్రాప్, రిస్ట్‌డ్రాప్, రైటర్స్ క్రాంప్స్, కార్పల్ టెన్నెల్ సిండ్రోమ్, అవాస్కులర్ నెక్రోసిస్, నిద్రలేమి, ఫిట్స్, హార్మోనల్ ఇన్‌బ్యాలెన్స్, ఆస్తమా, ఎలర్జీ, సైనసైటిస్, న్యూరాల్జియా, మయాల్జియా, సెరిబ్రల్ పాల్సీ, మెంటల్ రిటార్డేషన్, డయాబటిస్ (మేనేజ్‌మెంట్), ఒబెసిటి (వెయిల్ లాస్), ఆంక్జేటీ, డిప్రెషన్, టిన్నిటస్, వర్టిగో, హైపో/హైపర్‌థైరాయిడిజమ్ మరెన్నో సమస్యలకు చికిత్స అందిస్తామని తెలిపారు. పైసమస్యలతో బాధపడేవారు ఆక్యుపంక్చర్ అండ్ ఫిజియోథెరపీ సెంటర్, ద్వారకా నగర్, శ్రీ కృష్ణఆలయం దగ్గర, డోర్ నంబరు 1/719లో సంప్రదించాలని కోరారు.

నిబంధనలు పాటిద్దాం... ప్రాణాలు కాపాడుకుందాం

ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ వెంకటరాముడు

ప్రజాశక్తి - కడపఅర్బన్

ప్రజలు కరోనా నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ వెంకటరాముడు అన్నారు. శుక్రవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. మన ఆరోగ్యం మనచేతుల్లోనే ఉందన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని చెప్పారు. కరోనా విజృభిస్తున్నా ప్రజలు రోడ్లపైకి తండోపతండాలుగా వస్తున్నారని పేర్కొన్నారు. 35శాతం మంది అనవసరంగా బయట తిరుగుతున్నట్లు పోలీసులు, అధికారులు, నిపుణుల అభిప్రాయమని చెప్పారు. వర్షాకాలంలో రోగాలు ప్రబలే అవకాశం ఉందనాన్రు. జ్వరాల సీజన్ ఇప్పుడిప్పుడే ప్రారంభమైందని చెప్పారు. పొరపాటు జరిగితే ఒక్కరితోనే కాకుండా కుటుంబానికి మొత్తం కరోనా వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు ప్రస్తుతం జిల్లాలోని క్వారంటైన్ కేంద్రాలు అనుమానితులతో కిక్కిరిసి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సరదా కోసం బయట తిరగవద్దని చెప్పారు. యువకులకు సోకితే ఏమికాకపోయినా ఇంట్లో ఉండే పెద్దవాళ్లకు సోకే అవకాశం ఉందన్నారు. కరోనా రాకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ప్రజల్లో అవగాహన లేకపోతే ప్రమాదం కొని తెచ్చుకున్నట్లేనని చెప్పారు. అద్యవ సరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరించారు. వృద్ధులు, చిన్న పిల్లలు అస్సలు బయటకు రాకూదన్నారు. ఏదైనా పని మీద బయటకు రావల్సి వస్తే మాస్కులు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. సామాజిక దూరం తప్పక పాటించాలని చెప్పారు. దుకాణాల వద్ద వినియోగదారుల నిమిత్తం శానిటైజర్లు, సబ్బులు అందుబాటు లో ఉంచాలన్నారు. రోజురోజుకు కరోనా వల్ల ఎంతో మంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి తగిన సూచనలు, సలహాలు పాటించాలని చెప్పారు. ఇంట్లోనే ఉంటూ క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఆడపిల్ల ఆరోగ్యంపై ఆహార ప్రభావం

కాలం మారింది.. కాలంతో బాటూ మనమూ మారుతున్నాం. మనతో బాటే మన అలవాట్లు... అవసరాలు... ఆహార సౌకర్యాలు అన్నీ మారిపోతున్నాయి. ఫలితంగా ఆరోగ్యపరంగా స్థాయీ వ్యత్యాసాలు అనివార్యమవుతున్నాయి. ముఖ్యంగా ఇప్పుడు దొరకుతున్నంత వెరైటీ ఫుడ్స్ అప్పట్లో ఉండేవి కావు. చాలా ఇళ్లలోఉదయం మధ్యాహ్నం రాత్రీ ఇలా నాలుగు పూటలా కాస్తంత భోజనం చేసేసి, హాయిగా పనిపాటలు చేసుకునేవారు. ఆ తర్వాత కాలంలో ఉదయం సాయంత్రం టిఫిన్లు అల్పాహారాలు, మధ్యాహ్నం రాత్రి భోజనం తీసుకునేవారు. ఈ విధంగా ఇంట్లో శుచిగా రుచిగా తయారు చేసిన ఆహారం తీసుకున్నంతకాలం ఆరోగ్యంలో సమస్యలు చెప్పదగినంతా ఉండేవి కావు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఇంటిలో తయారు చేయడం చాలా తక్కువయ్యింది. రెడీమేడ్ ఫుడ్స్ కోసం పరుగులు ప్రారంభమయ్యాయి. ఇంట్లో కూడా అయిదు నిమిషాల్లో తయారయ్యే (ఇన్‌స్టెంట్ ఫుడ్స్) పదార్థాలపై మోజు పెరిగింది! ఫలితంగా.. ఇప్పుడన్నీ కోరి తెచ్చుకున్న కొనుక్కుతెచ్చుకున్న ఆరోగ్య సమస్యలే.... సమగ్ర పౌష్టికాహార లోపం బాలబాలికలు పలువురినీ సమస్యలకు గురిచేస్తున్నప్పటికీ ఆడపిల్ల విషయంలో వచ్చే ఆరోగ్య సమస్యలు కొంచెం అధికమనే చెప్పాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోనూ స్లమ్ ఏరియాల్లోనూ పెరిగే బాలికల్లో పౌష్టికాహార లోపం కారణంగా రక్తహీనత, ప్రొటీన్ క్యాలరీ మాల్ న్యూట్రిషన్, శారీరక మానసిక ఎదుగుదల లోపాలు, దంతసమస్యలు, రేచీకటి, స్కర్వీ రికెట్స్ వంటి వ్యాధులు నమోదువుతున్నాయి. ఈ వ్యాధుల కారణంగా ఆడపిల్లల్లో ఆలస్యంగా రజస్వల కావడం, రుతుక్రమంలో సమస్యలు ఎదురవుతుంటాయి. ఉదయం కార్బోహైడ్రేట్ ఫుడ్స్ (ఇడ్లీ, గారె, రాగి జావ, రోజుకో గుడ్డు, ఓ గ్లాసు పాలు), మధ్యాహ్నం రాత్రి ఆకుకూరలు, పప్పు లేదా మాంసకృత్తులు, నాన్‌వెజ్ కూతరో భోజనం తీసుకోవాలి. ముఖ్యంగా గ్రామీణ వైద్యశాలల్లో ఉచితంగా లభించే ఐరన్ ఫోలిక్ క్యాప్సూల్స్, కాల్షియం టాబ్లెట్స్, ఎ.ఎన్.డి. విటమిన్ టాబ్లెట్స్ వంటివి వాడటం శ్రేయస్కరం. చిన్నతనంలో ప్రేమ, గారాబం లేదా అజాగ్రత్తలతో ఆహార విషయంలో సమతుల్యత పాటించకపోతే – ఆడపిల్ల జీవితాంతం రకరకాల అనారోగ్య సమస్యలతో కాలం వెళ్లదీయాల్సి వస్తుందని ఆధునిక వైద్యశాస్త్రం హెచ్చరిస్తోంది. అందుకే ఆహార నియమాలు, జాగ్రత్తలపై అవగాహన అత్యవసరం. ఆహారం తీసుకునేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ప్లేట్లు శుభ్రంగా కడుక్కోవడం, అవకాశం ఉన్నవారు ఆకుల్లో భోజనం చెయ్యడం ఎప్పుడూ మంచి అలవాట్లే. ఆడపిల్లకు యుక్త వయసు వచ్చే వరకూ రోజుకు 2 వేలు నుండి 2,500 వరకు క్యాలరీల పౌష్టికాహారం అందించవలసి ఉంటుంది. గోధుమ రొట్టె, చపాతీలు, వర అన్నం ఇలా ఏది నచ్చితే అది తీసుకోవచ్చు. పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు వంటి సమతుల్యమైన ఆహారం తీసుకుంటూ... ఇగుర్లు వేపుడు కూరలు వాడకుండా ఉంటే ఆరోగ్యరీత్యా మంచిది. పచ్చికూరలు తీసుకునేటప్పుడుపైన తొక్క తియ్యడం మరిచిపోకూడదు. ఆడపిల్లకు పదో సంవత్సరం వచ్చే వరకూ ఎంతో కొంత నెయ్యి (రోజుకు రెండు నుండి నాలుగు స్పూన్లు) వాడటం మంచిది. పాలూ పెరుగూ విరివిగా వాడటం ఎప్పుడూ మంచిదే.

తినకూడనివి

ఆడపిల్ల అన్ని వయసుల్లోనూ ముఖ్యంగా పదేళ్లలోపు పిల్లలు కన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండటం ఆరోగ్యరీత్యా శ్రేష్టం. ఫాస్ట్‌ఫుడ్స్, వేపుడు కూరలు నాన్‌వెజ్ ఫ్రై కూరలు పూర్తిగా మానివేయాలి. బిర్యానీలు, ఫ్రైడ్‌రైస్, పలావులు వంటివి, నెలకు ఒక్కటెండు సార్లు మినహా అంతకు మించి తీసుకోవడం మంచిది కాదు. ముఖ్యంగా అందరూ చాలా ఇష్టంగా భావించే కూరగాయల జ్యూస్, క్యారెట్ జ్యూస్, పుచ్చకాయ రసం, స్వీట్లు, చాక్లెట్లు,

చిప్స్, బిస్కట్లు, ఐస్‌క్రీమ్, పెప్సీ, కోకోకోలా, ఫ్రూటీ వంటి కూల్‌డ్రింక్‌ల వంటివి అనారోగ్యానికి కారణంగా నిలుస్తున్నాయని అనేక కేసుల్లో తేలింది.

తినదగినవి

పరిశుభ్రమైన కూరముక్కలు, క్యారెట్ ముక్కలు, పుచ్చకాయ ముక్కలు, వారానికి రెండుస్లారు కోడిగుడ్డు, అన్నిరకాల పండ్లు విరివిగా ఈసుకోవాలి. చల్లని పానీయాలు కావాలనుకుంటే బిస్లరీ, డైట్‌కోక్, డైట్ పెప్సీలు తీసుకోవచ్చు. పుచ్చకాయలముక్కలు, అరటిపండ్లు తీసుకోవడంలో మితం పాటించడం అవసరం. ఫ్రెష్‌గా తయారు చేసిన నిమ్మకాయ షర్బత్ శరీరానికి చాలా మంచిది. పంచదారకు బదులుగా తేనె కలిపిన నిమ్మకాయ షర్బత్ పిల్లలకు మంచి ఆరోగ్యాన్నీ, తేజస్సునూ ఇస్తుంది. ప్రతి రోజూ పిల్లలకు బలమైన ఆహారం అంటే సున్నుండలూ, వేరు శనగపప్పు, బెల్లపుపాకం, తెల్లనువ్వులు బెల్లంతో చేసిన చిమ్మిలి వంటివి ఇంట్లో తయారు చేసుకుని తింటే ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచవచ్చు.

ఏ ఆహారం వల్ల ఏ సమస్యలు

తగినంత వ్యాయామం లేకుండా రోజుకు రెండు వేల క్యాలరీలకు మించిన ఆహారం తీసుకోవడం వల్ల 16 సంవత్సరాలు వచ్చేసరికే ఊబకాయం, షుగరు, బిపి వచ్చే ప్రమాదం ఉంటుంది. వేపుడు కూరలు, నూనెపదార్థాలు స్వీట్లు వంటివి తీసుకోవడం వల్ల 30 సంవత్సరాలు వచ్చేటప్పటికే గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది. ఫాస్ట్‌ఫుడ్స్, డీప్‌ఫ్రైల వల్ల పెద్దపేగులో క్యాన్సర్ వచ్చే ప్రనమాదం ఉంటుంది. అధిక క్యాలరీలు కలిగిన ఆహారం వల్ల మెచ్యూరిటీ ప్రాబ్లమ్స్, రుతుక్రమంలో తేడాలకూ, సంతాన సాఫల్యతాకణ ఉత్పత్తికీ విఘాతం కలగవచ్చు. చాక్లెట్లు బిస్కట్లు, కూల్‌డ్రింకులు, చిప్స్, పాప్‌కార్న్లు తీసుకోవడం వల్ల ఒబెసిటీ, పాలిసిస్టిక్ ఓవేరియన్ డిసీజెస్ (పిసిఒ) రుతుక్రమ సంబంధిత సమస్యలు, పిల్లలు కలగకపోవడంచ సంతాన ఉత్పత్తిలో ఇబ్బందులు ఏర్పడతాయి. క్యారెట్ జ్యూస్‌లు, కాయగూరలు జ్యూసులు లివర్‌కు సంబంధించిన సమస్యల్ని సృష్టించవచ్చు!

ఆడపిల్ల ఆరోగ్యాన్ని అతలాకుతలం చేస్తున్న నేటి ఆధునిక ఆహార వ్యవహారాల్లో తగినన్ని జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల వారి ఆరోగ్యాన్నే కాకుండా రేపటి తరం ఆరోగ్యాన్ని కూడా మనం చేజేతులా పాడు చేస్తున్నామని గమనించవలసి ఉంటుంది. అందుకే కచ్చితమైన ఆహార నియమాలు పాటించాలని వైద్య శాస్త్రం పదేపదే చెబుతుంది. ◆

CMYK

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ...
నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు
పొందుచున్న
డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మరియు పట్టణ ప్రజలందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ సునీల్
M.D.(GEN) MED.,
మెడికల్ స్పెషలిస్ట్ &
డయాబెటాలజిస్ట్

డా॥ సి.సుధాకర్ MBBS
సీనియర్ ఫిజిషియన్
మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్,
టిడిపి నగర నియోజకవర్గ అబ్జర్వర్,
టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి

శ్రీ బాలాజీ హాస్పిటల్స్
2/587, శంకరమఠం వీధి, రాజంపేట. ఫోన్: 08565-240288

చదవండి! చదివించండి !!

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. వివాహ, పుట్టిన రోజు, స్వదేశీ, విదేశీ ఆగమనం, పదవీ విరమణ సందర్భంగా మీ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షల ద్వారా మీ సంతోషాన్ని తెలియజేయండి

చిరునామా :
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం
42/347-10-,
సింహపురికాలనీ, కడప.
ఫోన్ : 08562 - 295623

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

వైద్యవృత్తిలో విశిష్ట సేవలందిస్తూ నిత్యం
ప్రజాసేవకే అంకితమై అందరి
మన్ననలు పొందుచున్న
డాక్టర్ మిత్రులకు, ప్రజలకు, శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ యస్.జహంగీర్ బాషా
MBBS, DNB, MNAMS (Ortho)
FIAS (Key Hole Surgeon).,
FIJR (Joint Replacement Surgeon)
IBOS (Stem Cell Theraphy Specialist)

JB HOSPITAL
Complete Ortho Care & Multispeciality Hospital
D.No.42/347-14-2-1, Opp. RTC Busstand Ingate, Beside Hotel Raghavendra,
Indane Gas Street, Simhapuri Colony, Kadapa-516 001.
Cell : 87904 12295, 85005 53815, 83747 43678

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ఆరోగ్యమే - మహాభాగ్యము

పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ...
ప్రజలకు తమ సేవలను అందిస్తూ....
వృత్తినే దైవంగా భావించి పనిచేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ప్రజాశక్తి
అభిమాని
కమలాపురం, వల్లూరు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

"ఆరోగ్యమే - మహాభాగ్యము"

వైద్యవృత్తిలో విశిష్ట సేవలందిస్తూ
నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు
పొందుచున్న డాక్టర్ మిత్రులకు, ప్రజలకు,
శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

**డాక్టర్
ఎమ్. మధుసూధన్‌రెడ్డి**
జిల్లా పరిపాలన అధికారి,
రాయచోటి, అన్నమయ్య జిల్లా.

డాక్టర్ ఎన్.కొండయ్య
డి.ఎం.హెచ్.ఓ.,
రాయచోటి, అన్నమయ్య జిల్లా.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ప్రజలకు విశిష్ట వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్స్‌కు శ్రేయోభిలాషులకు,
మిత్రులకు, మా కస్టమర్లకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

శ్రీ బాలాజి ఫిజియో థెరపి హాస్పిటల్
7036043453,
9705591847

బండ్రాల్లవీధి, రాజంపేట.
టంగుటూరు రోడ్డు,
బస్టాండు దగ్గర, నందలూరు.

ఎముకలు, కీళ్లు నరాలకు సంబంధించిన
అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును.

**డాక్టర్ నాగ
ఆంజనేయులు,**
BPT., MPT., IAP.,
న్యూరాలజి (నరాల స్పెషలిస్టు),
కన్సల్టెంట్ ఫిజియోథెరపిస్ట్

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

"ఆరోగ్యమే - మహాభాగ్యము"

వైద్యవృత్తిలో
విశిష్ట సేవలందిస్తూ
నిత్యం ప్రజాసేవకే
అంకితమై అందరి
మన్ననలు పొందుచున్న
డాక్టర్ మిత్రులకు,
ప్రజలకు,
శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు

డా॥ సి.రాధిక
మెడికల్ ఆఫీసర్,
పిహెచ్‌సి, చిన్నమండెం మండలం.

డా॥ సి.సునీత
మెడికల్ ఆఫీసర్,
పిహెచ్‌సి, చిన్నమండెం మండలం.